# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్
23-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:183

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## నిమ్స్‌లో అవినీతి డాక్టర్!



అడిషనల్ సూపరింటెండెంట్ లక్ష్మీ భాస్కర్ పై ఏసీబీ గురి

తనిఖీల్లో భారీగా ఆదాయానికి మించిన ఆస్తులు

వైద్య ఆరోగ్యశాఖలో సంచలనం

తెలంగాణలో ఏసీబీ అధికారులు మరింత దూకుడు పెంచారు. ఈసారి వైద్య ఆరోగ్యశాఖ పై దృష్టిపెట్టారు. అందులో భాగంగా హైదరాబాద్ నిమ్స్ అడిషనల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్ ఏసీబీకి చిక్కారు. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారన్న పక్కా సమాచారంతో ఏసీబీ అధికారులు దాడులు చేపట్టారు. హైదరాబాద్ తో పాటు ఉమ్మడి రంగారెడ్డి, ఇతర జిల్లాల పరిధిలోని మొత్తం 13 ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** హైదరాబాద్ ఎర్రగడ్డలోని కల్పతరువు అపార్ట్మెంట్స్ లో లక్ష్మీ భాస్కర్ నివాసంతో పాటు నిమ్స్ ఆసుపత్రి ఓ పి డి బ్లాక్ మొదటి అంతస్తులోని ఆయన అధికారిక చాంబర్, బంధువులు, బినామీలుగా అనుమాని స్తున్న సన్నిహితుల ఇళ్లలో అధికారులు క్షుణ్ణంగా సోదాలు జరుపుతున్నారు. భారీగా అక్రమ ఆస్తులు బయటపడినట్లు ప్రచారం నడుస్తోంది.

**కీలక డాక్యుమెంట్లు స్వాధీనం..**

గత కొద్దికాలం గా నిమ్స్ అడిషనల్ సూపరిండెంట్ గా కొనసాగుతున్నారు డాక్టర్ లక్ష్మీ భాస్కర్. ఈ తనిఖీల్లో భారీగా స్థిరాస్తుల కొనుగోలు పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, విల్లాలు, వ్యవసాయ భూములకు సంబంధించిన

- మిగతా 2వ పేజీలో

## తెలంగాణలో దసరాకు కొత్త పింఛన్లు!



అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందాల్సిందే

పారదర్శకంగా ఎంపిక ..వెరిఫికేషన్కు అదనపు సిబ్బంది

సీఎం రేవంత్ ఆదేశం

2లో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో సీఎం రేవంత్ రెడ్డి రాజకీయంగా దూకుడుగా ఉన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల్లో పట్టు పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.






2లో

## అర్ధరాత్రి రిమ్స్‌లో ఏం జరిగింది?

ఒక్కసారిగా పొగ.. పసికందుల ప్రాణాలు గాల్లోకి! సీఎం దిగ్భ్రాంతి

నవజాత శిశువుల విభాగంలో ఒక్కసారిగా మంటలు.. దట్టమైన పొగ

ఇద్దరు పసికందుల మృతి.. పలువురికి శ్వాస సంబంధిత ఇబ్బందులు

28 మంది చిన్నారులను అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ఘటనపై విచారణకు ఆదేశించిన సీఎం.. ఆస్పత్రుల భద్రతపై ప్రత్యేక తనిఖీలు

## పసికందుల మృతిపై రాజకీయ దుమారం..

రిమ్స్ విషాదంపై కేటీఆర్ ఆగ్రహం.. రూ.25 లక్షలు డిమాండ్

ముగ్గురు శిశువుల మృతికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ కేటీఆర్ ఆరోపణ

గాయపడిన చిన్నారులకు ప్రత్యేక వైద్యం.. ఎప్పటికప్పుడు ఆరోగ్య పర్యవేక్షణ చేయాలని సూచన

రాష్ట్రంలోని పిల్లల వార్డులు, ఐసీయూలపై నిపుణులతో తక్షణ తనిఖీలు చేయాలని డిమాండ్

మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఆదిలాబాద్ రిమ్స్‌లో నవజాత శిశువుల విభాగంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం రాజకీయంగానూ తీవ్ర చర్చకు దారితీసింది. ముగ్గురు చిన్నారులు మృతిచెందగా, మరో 23 మంది గాయపడిన ఘటనపై

- మిగతా 3వ పేజీలో


## తెలంగాణాలో చంద్రబాబు!

పదేపదే ఆయన పేరు ప్రస్తావిస్తున్న గులాబీ పార్టీ నేతలు

తమపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టే క్రమంలో లింక్

రేవంత్ గురుదక్షిణ గా ఏపీకి నీళ్లు వదిలేస్తున్నారంటూ ఆరోపణ..

2లో



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ లేదు. రాష్ట్ర విభజన తరువాత క్రమేపి టిడిపి తెలంగాణకు దూరమైంది. ఆ పార్టీకి కార్యకర్తల బలం ఉన్న.. ఎందుకో నాయకత్వం విషయంలో

## కెసిఆర్ ఫ్యామిలీ రచ్చ!

మీడియా ముందుకు ఆయన అన్న కుమార్తె రమ్యారావు


తమ తాతకు 10 ఎకరాల భూమి కూడా లేదని వెల్లడి

కెసిఆర్ కుటుంబానికి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి అంటూ ప్రశ్న



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ రాజకీయం కేసిఆర్ ఆస్తుల చుట్టూ తిరుగుతోంది. అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ కుటుంబ ఆస్తుల వివరాలను వెల్లడించారు. దీంతో గులాబీ పార్టీ ఆత్మరక్షణలో పడింది. అయితే ఇప్పటివరకు కేసీఆర్ కు అసలు ఆస్తులు లేవని.. సొంత ఇల్లు కూడా లేదని చెప్పుకొచ్చిన కేటీఆర్, హరీష్ రావులు మాట మార్చారు. తమది సంపన్న కుటుంబం అని.. తమ పూర్వీకులకు వందల ఎకరాల భూములు ఉన్నట్లు కేటీఆర్ ప్రకటించారు. అదే కేటీఆర్ గతంలో తమకు ఆస్తులు లేవంటూ సెలవిచ్చారు.

- మిగతా 2వ పేజీలో




## భూ యాత్ర వర్సెస్ నీళ్ల యాత్ర!

కెసిఆర్ ఫ్యామిలీ అక్రమ ఆస్తులపై కాంగ్రెస్ బస్సు యాత్ర

ప్రజల్లోకి బలంగా వెళ్తుండడంతో డిఫెన్స్ లో గులాబీ పార్టీ

విరుగుడుగా జూరాల ప్రాజెక్టు ముట్టడి

## సిరిసిల్లలో సీఎం సభ..

ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలతో పెరిగిన పొలిటికల్ హీట్

సెప్టెంబర్ 30న సీఎం రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ

లక్ష మందితో సభ నిర్వహణకు కాంగ్రెస్ భారీ కసరత్తు

22-ఏ భూములు, నేతన్నల బకాయిలు, రాజన్న ఆలయంపై ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు

కేటీఆర్, బీఆర్ఎస్ పాలనపై వరుస ఆరోపణలతో వేడెక్కిన రాజకీయ వాతావరణం

3లో

**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 22:** సిరిసిల్ల ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో మరోసారి హాట్‌స్పాట్‌గా మారింది. సెప్టెంబర్ 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిరిసిల్లలో భారీ బహిరంగ సభలో పాల్గొననున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు కదిలాయి. సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని



## బొల్లారం గన్ చోరీ..

నాలుగు నెలల 'స్కెచ్'! మల్లేష్ ప్లాన్‌పై పోలీసుల షాకింగ్ వివరాలు

సెలవు రోజే టార్గెట్.. భద్రత తక్కువగా ఉంటుందని అంచనా

చోరీ చేసిన తుపాకులను విక్రయించేందుకు సోషల్ మీడియాలో వేట

16 ఏళ్ల అనుభవంతో రెజిమెంట్ భద్రతపై ముందే అవగాహన

సీసీటీవీలపై మాజీ సహచరులను ఆరా తీసినట్లు పోలీసుల వెల్లడి



## అక్టోబర్‌లో వరంగల్‌కు రేవంత్..

సీఎం వరంగల్ టూర్.. నాయిని మాటలతో తెరపైకి ఆసక్తికర చర్చ

అక్టోబర్‌లో సీఎం రేవంత్ వరంగల్ పర్యటనకు అవకాశం

నగర అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నాయిని కీలక వ్యాఖ్యలు

ఎయిర్‌పోర్టుపై బీజేపీ నేతల విమర్శలకు నాయిని కౌంటర్

గాంధీ కుటుంబంపై వ్యాఖ్యలపైనా బీజేపీ నేతలకు ఘాటు హెచ్చరిక

2,3లో

## ఓయో గదిలో రక్తపు మరకలు..

మహిళ మృతి! ప్రియుడి కోసం పోలీసుల వేట

మాదాపూర్ సిద్ధిక్‌నగర్‌లోని ఓయో హోటల్‌లో కలకలం

తల, ముఖంపై తీవ్ర గాయాలతో మహిళ మృతి

గోడలు, బెడ్‌షీట్‌పై రక్తపు ఆనవాళ్లు.. క్లూస్ టీమ్ రంగంలోకి

మహిళతో హోటల్‌లో ఉన్న శ్రీనివాస రవితేజ కోసం ప్రత్యేక బృందాల గాలింపు




# కెసిఆర్ ఫ్యామిలీ రచ్చ!

దీంతో సోషల్ మీడియాకు ఆయన టార్గెట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ అన్న కుమార్తె రమ్యారావు మీడియా ముందుకు వచ్చారు. సంచలన అంశాలను వెల్లడించారు.

**తమ పూర్వీకుల ఆస్తుల వెల్లడి..**

కెసిఆర్ తండ్రి రాఘవరావుకు పది ఎకరాల భూమి కూడా ఉండేది కాదు అని బాంబు పేల్చారు రమ్యారావు. ఆమె కెసిఆర్ అన్న రంగారావు కుమార్తె. ఆమెతో పాటు కేటీఆర్ కు దాదాపు ఒకే సమయంలో వివాహాలు జరిగాయట. కానీ ఆ సమయంలో పది ఎకరాలు కూడా వారి వద్ద భూమి లేదట. కేటీఆర్ గుంటూరులో చదివితే.. ఆమె కరీంనగర్లో చదివే వారట. పది ఎకరాలు కూడా అప్పట్లో ఉండేవి కాదని.. కానీ ఇప్పుడు వందల కోట్ల సంపద కేసీఆర్ ఫ్యామిలీకి ఎక్కడి నుంచి వచ్చిందో సమాధానం చెప్పాలని రమ్యారావు డిమాండ్ చేశారు. మొత్తం కుటుంబ సభ్యుల అక్రమాస్తుల చిట్టాను ఆమె బయట పెట్టేసారు.

**సంతోష్ రావు అవినీతి..**

మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు రమ్యా రావు. కరీంనగర్ లో ఉన్నప్పుడు కనీస ఆదాయం కూడా లేని సంతోష్ రావుకు అధికారంలోకి వచ్చాక వేలకోట్ల ఆస్తులు ఎలా సమకూరాయి అని నిలదీశారు. బీసీల పేరుతో ఓ ప్రాజెక్టు నిర్వాసితులమని చెప్పి పరిహారాన్ని దోచుకున్నారని ఆరోపించారు. 2018 రాజ్యసభ ఎన్నికల అఫిడవిట్ లో కూడా ఆస్తులు సక్రమంగా చూపలేదని మండిపడ్డారు. భారీగా భూములు కబ్జా చేసారని ఆరోపించారు. సంతోష్ రావు పాల్పడిన భూ దందాలు, అక్రమాలు తెలిసి కూడా కేటీఆర్ ఆయనకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. మార్కుక్ లో 9 ఎకరాల భూమి, బంజారా హిల్స్ రోడ్ నెంబర్ 14, కొండాపూర్ వంటి అత్యంత ఖరీదైన ప్రేమ్ ఏరియాల్లో విలాసవంతమైన నివాసాలు, ఆస్తులు ఎలా సమకూరాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంతోష్ రావు భార్య రోహిణి పేరుతో నానాక్ రామ్ గూడా లో వెలసిన భారీ కమర్షియల్ భవనాలు, సోదరి సౌమ్య పేరుతో ఉన్న బినామీ భూములపై సమగ్ర విచారణ జరపాలని చేశారు. తీవ్ర అవినీతి ఆరోపణలు ఉన్న సంతోష్ రావును కేసీఆర్ కుటుంబం ఎందుకు అందలం ఎక్కించిందో సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మొత్తానికైతే కెసిఆర్ కుటుంబ ఆస్తులపై రేవంత్ ప్రారంభించిన చర్చ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలని షేక్ చేస్తోంది.

# తెలంగాణలో దసరాకు కొత్త పింఛన్లు!

ఇప్పటికే దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న లక్షలాది కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పట్టాలెక్కించారు. తాజాగా మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎదురుచూస్తున్న అర్హులందరికీ అక్టోబర్ నుంచే కొత్త సామాజిక పింఛన్లు మంజూరు చేయాలని నిర్ణయించారు. రాబోయే దసరా పండుగకు ముందే లబ్ధిదారుల చేతుల్లో ఈ పింఛన్ నగదు ఉండేలా చూడాలని అధికారులకు అత్యున్నత స్థాయి నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

**కొంతకాలంగా కొత్త పింఛన్లపై..**

గత కొంతకాలంగా తెలంగాణలో కొత్త పింఛన్ల అంశం తెరపైకి వచ్చింది. అయితే దాదాపు అధికారంలోకి వచ్చి మూడేళ్లు సమీపిస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ ఇప్పుడు ఒక అడుగు ముందుకు వేశారు. దసరా నుంచి కొత్త సామాజిక పింఛన్లు అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో దరఖాస్తుల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియను సరదాగా పూర్తి చేయాలని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు ఆదేశాలు అందాయి. ఎక్కడా చిన్నప్పటి జాప్యానికి తావు లేకుండా.... అవసరం అనుకుంటే మండల, గ్రామస్థాయిలో అదనపు సిబ్బందిని నియమించుకోవాలని ప్రభుత్వం అధికార యంత్రాంగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అర్హుడి కి పింఛన్ అందేలా పూర్తి పారదర్శకతతో రికార్డులను సిద్ధం చేయాలని.. ఎవరి వద్ద నుంచి ఎలాంటి సిఫార్సులు ఆశించకుండా అర్హత ప్రామాణికంగా లబ్ధిదారుల తుది జాబితాను ఖరారు చేయాలని అధికార వర్గాలు కు ఆదేశాలు అందాయి.

**ఒంటరి మహిళలు, వితంతు పింఛన్లు..**

ప్రధానంగా ఒంటరి మహిళలు, వితంతువుల పింఛన్ దరఖాస్తులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించింది. గత గులాబీ ప్రభుత్వ హయాంలో ఏళ్ల తరబడి కొత్త పింఛన్లు మంజూరు కాక.. వృద్ధులతో పాటు వితంతువులు కార్యాలయాలు చుట్టూ తిరిగేవారు. దానిని గుర్తు చేస్తూ ప్రతి పేదవాడి ఇళ్లల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చూడాలని రేవంత్ సర్కార్ గట్టి ఆలోచనతో ఉంది.. గత కొద్దిరోజులుగా రాజకీయంగా దూకుడు పెంచింది కాంగ్రెస్. విపక్షాలపై అవినీతి అస్త్రాన్ని ప్రయోగించింది. ఇప్పుడు సంక్షేమ పథకాలు బలంగా అమలు చేయడం ద్వారా దెబ్బతీయాలని చూస్తోంది.

# భూ యాత్ర వర్సెస్ నీళ్ల యాత్ర!

(మొదటి పేజీ తరువాయి)

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్ మధ్య జరుగుతున్న రాజకీయ సమరం హీటెక్కిస్తోంది. గత పదేళ్ల పాలనలో గులాబీ పార్టీ అగ్ర నేతలు వేలకోట్ల రూపాయల భూ దోపిడీకి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక బస్సు యాత్రలకు చేపడుతున్నారు. నేరుగా వారి ఫామ్ హౌస్ లు, వివాదాస్పదం మీడియా సాక్షిగా ప్రదర్శిస్తున్నారు. ఈ రియల్ ఎస్టేట్ ఎక్స్పోర్ట్ యాత్రలో ప్రజల్లో విస్తృతంగా చర్చకు దారితీస్తున్నాయి. గులాబీ పార్టీ డిఫెన్స్ లో పడుతోంది. అయితే దాని దృష్టి మళ్లించేందుకు గులాబీ దళం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. సాగునీటి సెంటిమెంట్ వస్త్రాన్ని భుజానికి ఎత్తుకుంది. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న యాత్రలకు చెక్ పెట్టేందుకు.. రైతు సమస్యల ముసుగులో కౌంటర్ యాత్రలు మొదలుపెట్టింది.

**భారీ నిరసన ప్రదర్శన..**

పాలమూరు పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద గులాబీ పార్టీ భారీ నిరసన ప్రదర్శన చేపట్టింది. ఖరీఫ్ చివరి దశలో పంటలు ఎండిపోతున్నాయంటూ మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, చిట్టెం రామ్మోహన్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి ప్రాజెక్టు ముట్టడికి ప్రయత్నం చేశారు. కొందరు




ఆందోళన కారులు దూసుకెళ్లి హెడ్ రెగ్యులేటర్ తాళాలు పగలగొట్టారు. ఎడమ కాలువ గేట్లు బలవంతంగా ఎత్తి నీటిని విడుదల చేయడం గందరగోళానికి దారి తీసింది. ప్రాజెక్టు భద్రతను సైతం ఖాతరు చేయకుండా గేట్లు బద్దలు కొట్టే స్థాయికి వ్యవహారం చేరడంతో పోలీసులు భారీగా అక్కడకు చేరుకున్నారు. గులాబీ పార్టీ ముఖ్య నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. నేతల గృహనిర్బంధం కూడా సాగింది.

**పెద్ద హైడ్రామా..**

జూరాల ప్రాజెక్టు వద్ద అంతా నిబంధనల ప్రకారమే జరుగుతుంది. ఆ విషయం గులాబీ పార్టీ నేతలకు తెలుసు. ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీరు నికరంగా తెలంగాణకే దక్కుతోంది. ఆయకట్టు అవసరాలకు అనుగుణంగా ఇరిగేషన్ ఇంజనీర్లు నీటి విడుదలను క్రమబద్ధీకరిస్తారు అన్న సంగతి దశాబ్దాల అనుభవం ఉన్న గులాబీ పార్టీ నేతలకు తెలియంది కాదు. కానీ కాంగ్రెస్ నేతలు చేపట్టిన భూ యాత్రలతో కేటీఆర్ ఫ్యామిలీ అవినీతిపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. దీంతో ఈ సాగునీటి సమరం ద్వారా ప్రజల దృష్టిని మళ్లించడంతోపాటు క్యాడర్ను నిస్తేజం నుంచి బయటపడేసేందుకు జూరాల వద్ద ఈ స్థాయి హైదరాబాద్ నడిపించారన్న విమర్శలు బలంగా వినిపించాయి. ప్రాజెక్టు భద్రతను గాలికి వదిలేసి గేట్లు ఎత్తడం బాధ్యత రాహిత్యమని అధికార కాంగ్రెస్ పార్టీ మండిపడుతోంది.

**తేలిపోతున్న బిఆర్ఎస్..**

ఒకవైపు కాంగ్రెస్ పార్టీ.. కెసిఆర్ ఫ్యామిలీ బినామీ ఆస్తులు, ఫామ్ హౌస్ లు, భూముల రిజిస్ట్రేషన్ పత్రాలను ఆధారాలుగా చూపిస్తూ రాజకీయంగా ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కానీ గులాబీ పార్టీ మాత్రం నీటి సంక్షోభం, రైతుల ఆవేదన పేరుతో కౌంటర్ అటాక్ చేస్తోంది. కేవలం రాజకీయ లాభం కోసం ప్రాజెక్టుల వద్ద విధ్వంసకర రీతిలో వ్యవహరించడం, గేట్లు పగలగొట్టడం వంటి చర్యలు ప్రజల్లో సానుభూతి మాట అటు ఉంచితే.. తిరిగి విమర్శలమే మూటగట్టుకునే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అక్టోబర్‌లో వరంగల్‌కు రేవంత్..

**వరంగల్, సెప్టెంబర్ 22:** వరంగల్ రాజకీయాల్లో మరోసారి సీఎం పర్యటన అంశం చర్చనీయాంశంగా మారింది. నగరంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న వేళ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి త్వరలో వరంగల్‌కు రానున్నారంటూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని పెంచాయి. అక్టోబర్‌లో సీఎం పర్యటన ఉండొచ్చని ఆయన వెల్లడించడంతో.. పర్యటన ఎప్పుడు? ఏ కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు? నగరానికి ఏ కొత్త ప్రకటనలు వస్తాయి? అనే చర్చ మొదలైంది. అక్టోబర్ మొదటి వారంలో సీఎం వరంగల్‌కు వచ్చే అవకాశం ఉందంటూ ఈ నెల 17న స్థానికంగా కూడా వార్తలు వెలువడ్డాయి. నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. వరంగల్ రూపురేఖలు మార్చేలా పలు అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇదే సమయంలో ఈ పనులపై వస్తున్న విమర్శలకు కూడా ఆయన ఘాటుగా స్పందించారు.

**సీఎం పర్యటనపై ఆసక్తి**

వరంగల్ నగరానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన ఉంటుందన్న అంశం కొత్తది కాదు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గతంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ వసంతోత్సవాలు, కాకతీయ విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ కార్యక్రమాలకు సీఎం హాజరు కావాలని కోరినట్లు స్థానిక నివేదికలు పేర్కొన్నాయి. తాజాగా అక్టోబర్‌లో సీఎం వరంగల్ పర్యటన ఉండొచ్చని నాయిని చెప్పడంతో ఈ అంశంపై మళ్లీ చర్చ మొదలైంది. దసరా పండుగకు ముందే పర్యటన జరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్న నేపథ్యంలో అధికార యంత్రాంగం కూడా అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**నగర అభివృద్ధిపైనే ఫోకస్**

వరంగల్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని నాయిని తెలిపారు. రోడ్లు, మౌలిక వసతులు, నగర అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని చెప్పారు. ఇటీవల వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి సంబంధించిన అంశాలపై



ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతోనూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశమైనట్లు నివేదికలు వెలువడ్డాయి. ఈ సమావేశంలో నాయిని రాజేందర్‌రెడ్డితో పాటు వరంగల్ ఎంపీ కడియం కావ్య, కుడా చైర్‌పర్సన్, కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో నగర అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని నాయిని పేర్కొన్నారు.

**ఎయిర్‌పోర్టుపై బీజేపీకి ప్రశ్నలు**

వరంగల్‌కు విమానాశ్రయం అంశం కూడా నాయిని వ్యాఖ్యల్లో ప్రస్తావనకు వచ్చింది. ఎయిర్‌పోర్టు విషయంలో బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆయన ప్రశ్నలు సంధించారు. గతంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య రాజకీయ అవగాహన ఉందని ఆరోపించిన నాయిని.. ఆ సమయంలో వరంగల్‌కు విమానాశ్రయం ఎందుకు తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం వరంగల్ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి పనులపై రాజకీయ విమర్శలు చేయడం కంటే నగరానికి అవసరమైన మౌలిక వసతులు, పెట్టుబడులు, కీలక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని నాయిని పేర్కొన్నారు.

**గాంధీ కుటుంబంపై వ్యాఖ్యలకు కౌంటర్**

ఇక కాంగ్రెస్ అగ్రనాయకత్వం, గాంధీ కుటుంబంపై బీజేపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపైనా నాయిని స్పందించారు. గాంధీ కుటుంబాన్ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని బీజేపీ నేతలకు సూచించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి నాయిని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబ రాజకీయ నేపథ్యంతో బండి సంజయ్‌ను పోల్చే స్థాయి లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# అర్ధరాత్రి రిమ్స్‌లో ఏం జరిగింది?

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అర్ధరాత్రి వేళ ఆస్పత్రిలో ఒక్కసారిగా మంటలు.. ఆ వెంటనే దట్టమైన పొగ.. ఇంకోవైపు ఇంక్యుబేటర్లలో చికిత్స పొందుతున్న పసికందులు. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితిలో సిబ్బంది, తల్లిదండ్రులు చిన్నారులను బయటకు తరలించేందుకు పరుగులు తీశారు. ఆదిలాబాద్ రిమ్స్‌లోని స్పెషల్ న్యూబోర్న్ కేర్ యూనిట్ (ఎస్‌ఎన్‌సీయూ)లో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటనలో ఇద్దరు నవజాత శిశువులు మృతి చెందగా.. పలువురు చిన్నారులను అత్యవసర చికిత్స కోసం ఇతర ఆస్పత్రులకు తరలించారు.

**ఏం జరిగిందంటే...**

రాత్రి సమయంలో ఎస్‌ఎన్‌సీయూ వార్డులో ఒక్కసారిగా ఏసీ యూనిట్ వద్ద మంటలు చెలరేగాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం ఏసీకి సంబంధించిన విద్యుత్ లోపమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే ప్రమాదానికి ఖచ్చితమైన కారణం పూర్తిస్థాయి దర్యాప్తు తర్వాతే తేలనుంది. మంటలు వ్యాపించడంతో వార్డు మొత్తం పొగతో నిండిపోయింది. ఆ సమయంలో వార్డులో చికిత్స పొందుతున్న చిన్నారులను కాపాడేందుకు సిబ్బంది వెంటనే రంగంలోకి దిగారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి, చిన్నారులను ఒక్కొక్కరినీ బయటకు తరలించే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బంది కూడా అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకున్నారు. వివిధ నివేదికల ప్రకారం సుమారు 27--28 మంది శిశువులను సురక్షితంగా తరలించారు.

**పసికందుల కోసం ఉరుకులు.. విషాదంగా ముగిసిన ప్రయత్నం**

మంటలతో పాటు దట్టమైన పొగ వ్యాపించడంతో చిన్నారుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఒక ఐదు రోజుల శిశువు ఘటనలోనే మృతి చెందగా, మరో చిన్నారి చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు అధికారులు తెలిపారు. కొందరు శిశువులు పొగ పీల్చుకోవడంతో అస్వస్థతకు గురయ్యారు. అత్యవసర పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని పలువురిని ఇతర ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించారు. ఘటనతో రిమ్స్‌లో ఒక్కసారిగా తీవ్ర కలకలం నెలకొంది. సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పోలీసు, వైద్య, అగ్నిమాపక అధికారులు కూడా ఘటనాస్థలిని పరిశీలించి ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు సేకరించారు. ఏసీ వ్యవస్థతో పాటు విద్యుత్ సరఫరా, అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

# నిమ్స్‌లో అవినీతి డాక్టర్!

(మొదటి పేజీ తరువాయి)

కీలక పత్రాలతో పాటు విలువైన బంగారు ఆభరణాలు, నగదు నిల్వలను పనికి బృందాలు లెక్కిస్తున్నాయి. నిమ్స్ లో దాదాపు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారు. ఐదేళ్లుగా అడిషనల్ సూపరింటెంట్ వంటి కీలక హోదాను అడ్డం పెట్టుకుని అక్రమ మార్గాల్లో భారీ ఆస్తులను కూడా పెట్టారని ఆరోపణలు ఉన్నాయి.

**బ్యాంకు లాకర్లలో..**

భారీగా బినామీలు ఆరోపణలు ఉన్నాయి. ఆయన కుటుంబ సభ్యుల పేరుతో పలు బ్యాంకు ఖాతాలు, ఫిక్స్డ్ డిపాజిట్లు, బ్యాంకు లాకర్లపై ఏసీబీ ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే పలు బ్యాంకు లాకర్ల లావాదేవీలు నిలిపివేసి.. పరిశీలించేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. డాక్టర్ లక్ష్మీ భాస్కర్ పై గతంలోనూ లావాదేవీలు, పరిపాలనాపరమైన నిధుల మళ్లింపు ఆరోపణలు ఉన్నాయి. డాక్యుమెంట్లతో సహా ఆ పాత వ్యవహారాలకు ఏమైనా లింకులు ఉన్నాయా అన్న కోణంలో కూడా దర్యాప్తు వేగవంతం చేశారు.

**పదుల కోట్లలో ఆస్తులు..**

ప్రస్తుతం తనిఖీల్లో గుర్తించిన స్థిరాస్తుల డాక్యుమెంట్లు విలువతో పోలిస్తే బహిరంగ మార్కెట్ విలువ పదులకోట్లలోనే ఉంటాయని అంచనాలు ఉన్నాయి. డాక్టర్ లక్ష్మీ భాస్కర్ అధికారికంగా ప్రకటించిన వార్షిక ఆదాయానికి, క్షేత్రస్థాయిలో బయటపడుతున్న ఆస్తుల విలువకు ఏమాత్రం పొంతన లేకపోవడంతో పూర్తిస్థాయి వ్యత్యాసాన్ని లెక్కించే పనిలో పడ్డారు. అయితే ఇప్పుడు ఏసీబీ గురి అటు తిరిగి ఇటు తిరిగి నిమ్స్ పై పడటం వైద్య ఆరోగ్యశాఖలో గుబులు రేపుతోంది..

# తెలంగాణాలో చంద్రబాబు!

పట్టించుకోవడం లేదు చంద్రబాబు. ఇంతవరకు అక్కడ పార్టీ అధ్యక్షుడిని కూడా నియమించలేదు. దీని వెనుక రకరకాల చర్చ ఉంది. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ కోసమే ఈ నిర్ణయం అన్న వారు ఉన్నారు. బిజెపి బలోపేతం కోసమే అని అభిప్రాయ పడినవారు ఉన్నారు. మరోవైపు గులాబీ పార్టీ కోసమే చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు అన్నవారు ఉన్నారు. ఎందుకంటే టిడిపిని చూపించి, చంద్రబాబును చూపించి కెసిఆర్ అండ్ శిబిరం ఎంత రాజకీయం చేయాలో అంతలా చేసింది. అందుకే వ్యూహాత్మకంగా అక్కడ



పోటీ నుంచి తప్పుకొని రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు అనేది ఖచ్చితమైన ఒక అభిప్రాయం.

**భూముల అస్త్రంతో..:** అయితే ఇప్పటికీ తెలంగాణ రాజకీయాల్లో చంద్రబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తూనే ఉంది. తాజాగా రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా కెసిఆర్ భూములపై సమగ్ర విచారణ చేపడతామని స్పష్టమైన ప్రకటన చేసిన తర్వాత తెలంగాణ రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. కెసిఆర్ ఫ్యామిలీ ఆస్తుల వివరాలను బయట పెట్టడంతో గులాబీ పార్టీ పూర్తిగా డిఫెన్స్ లో పడిపోయింది. ఆ ఉచ్చు నుంచి బయటపడేందుకు సరికొత్త సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించాలని చూస్తోంది. కెసిఆర్, కేటీఆర్ ఫామ్ హౌస్ లపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుండడంతో.. ప్రజల దృష్టిని మళ్లించేందుకు గులాబీ పార్టీ నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు పేరును మళ్ళీ పదే పదే ప్రస్తావిస్తున్నారు.

**అక్రమంగా నీళ్లు వదిలేస్తున్నారంటూ..:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్కు అక్రమంగా నీళ్లు వదిలేస్తున్నారని.. గురుదక్షిణ కింద తెలంగాణ హక్కులను తాకట్టు పెడుతున్నారని కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి సీనియర్ నేతలు ఒకే గలంలో తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇటీవల భూముల ఆక్రమణలపై రేవంత్ రెడ్డి స్వయంగా ఈ ముగ్గురు నేతల పేర్లను ప్రస్తావిస్తూ తీవ్రమైన ఆరోపణలు చేశారు. రేవంత్ సంధించిన ప్రశ్నలకు నేరుగా, వాస్తవాలతో కూడిన సమాధానం చెప్పలేకనే.. గులాబీ పార్టీ నేతలు ఉద్దేశపూర్వకంగానే ఏపీ అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబును టార్గెట్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తానికి అయితే తమకు రాజకీయ ఇబ్బందులు వచ్చిన ప్రతిసారి గులాబీ పార్టీ నేతలకు చంద్రబాబు ఒక అస్త్రంగా మారుతున్నారు. అయితే తెలంగాణ సమాజంలో చంద్రబాబుపై ఉన్న అభిప్రాయం మారుతోంది. ఒక రకమైన సానుకూల దృక్పథం ఏర్పడుతోంది.



# బొల్లారం గన్ చోరీ..

(మొదటి పేజీ తరువాయి)

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** బయటికి చూస్తే అది సాధారణ సెలవు రోజు.. కానీ బొల్లారం మద్రాస్ రెజిమెంట్‌లో అదే రోజును ఆయుధాల చోరీకి నిందితుడు ఎంచుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆయుధాలు అదృశ్యమైన కేసులో మల్లేష్‌ను విచారిస్తున్న కొద్దీ.. చోరీ వెనుక ముందస్తు ఆలోచన, రెజిమెంట్‌పై ఉన్న అవగాహన, ఆయుధాల విక్రయానికి చేసిన ప్రయత్నాలపై వివరాలు బయటపడుతున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడు ఒక్కసారిగా ఈ చోరీకి పాల్పడలేదని, సుమారు నాలుగు నెలల ముందే ఆయుధాలను అపహరించాలనే ఆలోచనతో ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు విచారణలో తేలిందని అధికారులు వెల్లడించారు. రెజిమెంట్‌లో పరిస్థితులను గమనిస్తూ అనువైన సమయం కోసం ఎదురుచూసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

**ఆదివారమే ఎందుకు?**

రెజిమెంట్‌లో సాధారణ రోజులతో పోలిస్తే సెలవు రోజున అధికారుల రాకపోకలు, భద్రతా సిబ్బంది కదలికలు కొంత తక్కువగా ఉంటాయని మల్లేష్ భావించినట్లు పోలీసులు తెలిపారు. ముఖ్యంగా ఆదివారం పర్యవేక్షణ తక్కువగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసి అదే రోజును ఎంచుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. గార్డ్ ఇన్‌చార్జ్‌లు, ఇతర అధికారుల విధులు, భద్రతా ఏర్పాట్లపై తనకు ఉన్న పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే ప్రయత్నం చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చోరీకి ముందు రెజిమెంట్‌లోని పరిస్థితులను నిందితుడు పరిశీలించినట్లు దర్యాప్తు అధికారులు చెబుతున్నారు.

**గన్స్ కొట్టేసి ఏం చేయాలనుకున్నాడు?**



ఆయుధాలను చోరీ చేసిన తర్వాత వాటిని తన వద్దే ఉంచుకోవాలన్న ఉద్దేశం మల్లేష్‌కు లేదని పోలీసులు తెలిపారు. వాటిని ఇతరులకు విక్రయించి డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ముందుకు వెళ్లినట్లు విచారణలో గుర్తించామని చెప్పారు. ఈ క్రమంలో సోషల్ మీడియా వేదికల ద్వారా ఆయుధాలు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపే వ్యక్తుల కోసం మల్లేష్ ప్రయత్నించినట్లు పోలీసులు పేర్కొన్నారు. తనకు ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు చోరీ చేసిన ఆయుధాలను డబ్బుగా మార్చుకోవాలని భావించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. అదే సమయంలో తనను విధుల నుంచి తొలగించడంపై మల్లేష్‌లో అసంతృప్తి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా మూడేళ్ల సర్వీస్ మిగిలి ఉండగానే ఉద్యోగం కోల్పోవడం అతడిలో ఆగ్రహాన్ని పెంచినట్లు విచారణలో వెల్లడైందన్నారు.

**16 ఏళ్ల పరిచయం.. అదే కీలకంగా మారిందా?**

మద్రాస్ రెజిమెంట్‌లో సుమారు 16 సంవత్సరాలు పనిచేసిన అనుభవం మల్లేష్‌కు ఉందని పోలీసులు తెలిపారు. దీంతో అక్కడి భద్రతా వ్యవస్థ, విధుల నిర్వహణ, సిబ్బంది కదలికలపై అతడికి మంచి అవగాహన ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ అనుభవాన్ని ఉపయోగించుకుని ఆయుధాలను బయటకు తరలించేందుకు అనువైన పరిస్థితులను ముందుగానే అంచనా వేసినట్లు దర్యాప్తులో గుర్తించామని పోలీసులు వెల్లడించారు. ఆయుధాలు కనిపించకుండా పోతే రెజిమెంట్ అధికారులపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని అతడు భావించి ఉండొచ్చని తెలిపారు. తనపై ఉన్న అసంతృప్తిని అధికారులకు ఇబ్బంది కలిగించే విధంగా చూపించాలనే ఉద్దేశం కూడా ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

**సీసీ కెమెరాలపై కూడా ఆరా..**

చోరీకి ముందు మల్లేష్ తనకు పరిచయం ఉన్న కొందరు మాజీ ఆర్మీ సహచరులతో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు. ఇన్‌చార్జ్ నాయక్ వినోద్, మ్యాగజైన్ ఇన్‌చార్జ్ బల్లి మధు, గార్డ్ ఇన్‌చార్జ్ హవాల్దార్ కేవీ రమణ, క్వార్టర్ గార్డ్ ఇన్‌చార్జ్ నిరేష్ తదితరులతో అతడి ఫోన్ సంభాషణలపై పోలీసులు దృష్టి సారించారు. ఈ సంభాషణల్లో రెజిమెంట్‌లోని సీసీటీవీ కెమెరాల గురించి కూడా వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. కెమెరాల పనితీరు, భద్రతా పర్యవేక్షణ వంటి అంశాలపై అతడు ఆరా తీసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం మల్లేష్ కాల్ డేటా, అతడికి పరిచయమున్న వ్యక్తులతో సంబంధాలు, ఆయుధాల విక్రయానికి చేసిన ప్రయత్నాలు తదితర అంశాలను పోలీసులు లోతుగా పరిశీలిస్తున్నారు. ఆయుధాల చోరీ వెనుక ఎవరైనా సహకరించారా? చోరీ చేసిన ఆయుధాలను ఎవరికి విక్రయించేందుకు ప్రయత్నించాడు? ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది

# ఓయో గదిలో రక్తపు మరకలు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ఓ హోటల్ గదిలో రక్తపు మరకలు.. తీవ్ర గాయాలతో ఓ మహిళ.. ఆస్పత్రికి తరలించిన కొద్దిసేపటికే మృతి.. ఆమెతో పాటు గదిలో ఉన్న వ్యక్తి మాత్రం అక్కడ కనిపించకుండా పోయాడు. అసలు ఆ గదిలో ఏం జరిగింది? మహిళకు గాయాలు ఎలా అయ్యాయి? ఆమె మృతికి ముందు ఏం జరిగింది? ఇప్పుడు ఈ ప్రశ్నలే మాదాపూర్ పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారాయి. మాదాపూర్ సిద్ధిక్‌నగర్‌లోని ఓయో హోటల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. విశాఖపట్నానికి చెందిన ఓ మహిళ తీవ్ర గాయాలతో కొండాపూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి చేరగా.. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆమెతో కలిసి హోటల్‌లో ఉన్నట్లు చెబుతున్న శ్రీనివాస రవితేజ మాత్రం ఆ తర్వాత కనిపించకుండా పోవడంతో పోలీసులు అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

**సోమవారం హోటల్‌కు.. తెల్లవారుజామున ఆస్పత్రికి**

పోలీసుల ప్రాథమిక దర్యాప్తు ప్రకారం.. విశాఖపట్నానికి చెందిన శ్రీనివాస రవితేజతో పాటు ఓ మహిళ సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు వచ్చారు. అనంతరం మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సిద్ధిక్‌నగర్‌లో ఉన్న ఓయో హోటల్‌లో గది తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. కొంత సమయం తర్వాత అదే గదిలో మహిళ తీవ్ర గాయాలతో ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. మంగళవారం తెల్లవారుజామున సుమారు ఒంటి గంట సమయంలో ఆమెను శ్రీనివాస రవితేజ, హోటల్ సిబ్బంది కలిసి కొండాపూర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆస్పత్రిలో వైద్యులు పరీక్షించే సమయానికే ఆమె ప్రాణాలు కోల్పోయింది. దీంతో విషయం పోలీసుల దృష్టికి వెళ్లింది.

**ఆస్పత్రి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి**

మహిళ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే ఆమెతో వచ్చిన శ్రీనివాస రవితేజ అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో ఈ ఘటనపై అనుమానాలు మరింత పెరిగాయి. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు




ఆస్పత్రికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మహిళ ముఖం, తల భాగంలో బలమైన గాయాలతోపాటు వాపు ఉన్నట్లు గుర్తించారు. సాధారణ అనారోగ్యంతో మృతి చెందినట్లు కాకుండా గాయాల నేపథ్యంలో ఘటనను అనుమానాస్పదంగా పరిగణిస్తూ దర్యాప్తు ప్రారంభించారు.

**గదిలో కనిపించిన రక్తపు ఆనవాళ్లు**

అసలు విషయం తెలుసుకునేందుకు పోలీసులు హోటల్‌లోని ఆమె బస చేసిన గదికి వెళ్లారు. అక్కడ కనిపించిన దృశ్యాలు దర్యాప్తులో కీలకంగా మారాయి. గదిలోని బెడ్‌షీట్‌తో పాటు గోడలపై కూడా రక్తపు మరకలు కనిపించినట్లు పోలీసులు తెలిపారు. మహిళకు గాయాలు ఎలా అయ్యాయనే కోణంలో పోలీసులు గదిలోని ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. వెంటనే క్లూస్ టీమ్‌ను రప్పించి అక్కడ లభించిన ఆధారాలను సేకరించారు. గదిలోని వస్తువులు, రక్తపు ఆనవాళ్లు తదితర అంశాలను దర్యాప్తులో భాగంగా పరిశీలిస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో గదిలో ఏం జరిగిందనే విషయాన్ని నిర్ధారించేందుకు ఆధారాలను విశ్లేషిస్తున్నారు.

**హోటల్ సిబ్బందిని ఆరా..**

మహిళ, శ్రీనివాస రవితేజ హోటల్‌కు ఎప్పుడు వచ్చారు? గదిలోకి వెళ్లిన తర్వాత ఎవరైనా బయటకు వచ్చారా? రాత్రి సమయంలో హోటల్‌లో ఏదైనా అసాధారణ పరిస్థితి కనిపించిందా? అనే వివరాలను పోలీసులు సిబ్బందిని అడిగి తెలుసుకుంటున్నారు. అదే సమయంలో హోటల్‌లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు. హోటల్‌లోకి వచ్చినప్పటి నుంచి ఆస్పత్రికి తరలించే వరకు చోటుచేసుకున్న పరిణామాలను క్రమంగా గుర్తించేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

**పోస్టుమార్టం నివేదికే కీలకం**

మృతదేహాన్ని పోలీసులు ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తయిన తర్వాత మహిళ మృతికి అసలు కారణం ఏమిటన్న దానిపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. గాయాల స్వభావం, వాటి తీవ్రత తదితర అంశాలపై వైద్యుల నివేదిక కీలకంగా మారనుంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించి పలు కోణాల్లో దర్యాప్తు సాగుతోంది. మహిళకు గాయాలు ఎలా అయ్యాయి? ఆ సమయంలో ఆమెతో ఎవరు ఉన్నారు? గాయాల అనంతరం ఆమెను ఆస్పత్రికి ఎందుకు తీసుకెళ్లాల్సి వచ్చింది? అనంతరం శ్రీనివాస రవితేజ ఎందుకు అక్కడి నుంచి వెళ్లిపోయాడు? అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

**ప్రత్యేక బృందాలతో గాలింపు**

మహిళతో కలిసి హోటల్‌లో బస చేసినట్లు గుర్తించిన శ్రీనివాస రవితేజ ఆచూకీ ప్రస్తుతం పోలీసులకు అత్యంత కీలకంగా మారింది. అతడిని గుర్తించి విచారిస్తే ఘటనకు దారితీసిన పరిస్థితులపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి అతడి కోసం గాలిస్తున్నారు. అతడి కదలికలకు సంబంధించిన వివరాలను సేకరించడంతోపాటు అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం మహిళ మృతిని అనుమానాస్పద మరణంగా పరిగణిస్తూ దర్యాప్తు కొనసాగుతోంది. పోస్టుమార్టం నివేదిక, క్లూస్ టీమ్ సేకరించిన ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీ, హోటల్ సిబ్బంది వాంగ్మూలాలు, శ్రీనివాస రవితేజ ఆచూకీ.. ఈ అంశాలన్నింటినీ కలిపి చూస్తేనే అసలు ఘటనకు సంబంధించిన పూర్తి విషయం బయటపడే అవకాశం ఉంది.

# పసికందుల మృతిపై రాజకీయ దుమారం..

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ, భద్రత విషయంలో నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఈ ఘటనను సాధారణ ప్రమాదంగా పరిగణించకుండా బాధ్యతను నిర్ధారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రిమ్స్‌లో ప్రమాదం జరిగిన సమయంలో అత్యంత సున్నితమైన దశలో ఉన్న శిశువులు చికిత్స పొందుతున్న విషయాన్ని ప్రస్తావించిన కేటీఆర్.. ప్రస్తుతం వైద్యం పొందుతున్న పిల్లలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వారికి అవసరమైన వైద్య సదుపాయాలను అందించడంతో పాటు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**ముందే చెప్పినా పట్టించుకోలేదా?**

రిమ్స్‌లోని పరిస్థితులపై తమ పార్టీకి చెందిన స్థానిక నాయకులు గతంలోనే సంబంధిత అధికారుల దృష్టికి అంశాలను తీసుకెళ్లారని కేటీఆర్ పేర్కొన్నారు. అయినప్పటికీ అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టలేదని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా నవజాత శిశువులు చికిత్స పొందే విభాగాల్లో విద్యుత్ వ్యవస్థలు, వైద్య పరికరాలు, అగ్నిమాపక సదుపాయాల నిర్వహణ విషయంలో నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు. ఇదే సందర్భంలో రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితిపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. పిల్లల వార్డులు, ఐసీయూల్లో భద్రతా ఏర్పాట్లను వైద్య, సాంకేతిక నిపుణులతో పరిశీలించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ వ్యవస్థలు, ఫైర్ సేఫ్టీ పరికరాలు, అత్యవసర తరలింపు మార్గాలు, కీలక వైద్య పరికరాల పనితీరును సమగ్రంగా తనిఖీ చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా లోపాలను గుర్తించి వెంటనే సరిచేయాలని సూచించారు.

**రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి**

పసికందులను కోల్పోయిన కుటుంబాలు తీవ్ర విషాదంలో ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరుతూ.. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బీఆర్ఎస్ తరఫున డిమాండ్ చేశారు. గాయపడిన చిన్నారులకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు వారి కుటుంబాలకు అవసరమైన సహాయాన్ని అందించాలని కోరారు. రిమ్స్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రమాదానికి దారితీసిన కారణాలను వెలికితీయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్య సంస్థల్లో భద్రతా ప్రమాణాలపై నిపుణుల పరిశీలన నిర్వహించి లోపాలు ఉంటే వాటిని సరిచేయాలని కోరారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, పరిహారం డిమాండ్ నేపథ్యంలో రిమ్స్ ఘటనపై రాజకీయ విమర్శలు మరింత తీవ్రతరమయ్యాయి.

## తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన.. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక

**బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం**

**తెలంగాణలో రెండ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు**

**ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ**

**తీవ్ర వాయుగుండంగా మారనున్నట్లు అంచనా**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళ, బుధవారాల్లో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తాయని పేర్కొంది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు అధికారులు 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేశారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

# సిరిసిల్లలో సీఎం సభ..

పార్టీ నేతలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ చర్చకు దారితీశాయి. కేటీఆర్, బీఆర్ఎస్ గత పాలనను ప్రస్తావిస్తూ ఆయన చేసిన విమర్శలు సభకు ముందే సిరిసిల్ల రాజకీయాల్లో వేడిని పెంచాయి.

**లక్ష మందితో సభకు ప్లాన్..**

సెప్టెంబర్ 30న నిర్వహించనున్న సీఎం సభను భారీ స్థాయిలో నిర్వహించేందుకు కాంగ్రెస్ సన్నాహాలు చేస్తోంది. లక్ష మందిని సమీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నామని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించి పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేసి కార్యకర్తలను సభకు సమాయత్తం చేయాలని ఆది శ్రీనివాస్ సూచించారు. నియోజకవర్గాలు, మండలాల వారీగా సమన్వయం పెంచి జన సమీకరణపై దృష్టి పెట్టాలని చెప్పారు. సీఎం సభను విజయవంతం చేసేందుకు ఉమ్మడి జిల్లా మంత్రులు, పీసీసీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కూడా ఆయన వెల్లడించారు.

**సీఎం రాక.. సిరిసిల్లపై ఫోకస్**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి సభ జరగనుండటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. సిరిసిల్లతో పాటు బీఆర్ఎస్ నేతలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో బహిరంగ సభలకు కాంగ్రెస్ సిద్ధమవుతున్నట్లు తాజా నివేదికలు పేర్కొంటున్నాయి. ఇటీవల నకిరేకల్‌లో జరిగిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్లకు వస్తానని ప్రకటించిన నేపథ్యంలో సెప్టెంబర్ 30న సభ ఖరారైనట్లు వార్తలు వెలువడ్డాయి. దీంతో సీఎం పర్యటనపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తుండగా.. బీఆర్ఎస్ శిబిరంలోనూ ఈ సభపై రాజకీయ చర్చ మొదలైంది.

**కేటీఆర్‌పై ఆది శ్రీనివాస్ విమర్శలు**

సీఎం పర్యటన నేపథ్యంలో ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్, కేటీఆర్‌పై పలు విమర్శలు చేశారు. సెప్టెంబర్ 30 తర్వాత సిరిసిల్ల రాజకీయాల్లో మార్పు మొదలవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇవి ఆయన చేసిన రాజకీయ వ్యాఖ్యలు, ఆరోపణలేనని గమనించాలి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చోటుచేసుకున్నట్లు ఆయన చెబుతున్న భూములు, ఫామ్‌హౌస్‌ల వ్యవహారాలను కూడా ప్రస్తావించారు. ఎర్రవెల్లి, రంగనాయకసాగర్, జన్వాడ ప్రాంతాల్లో ఫామ్‌హౌస్‌ల అంశాన్ని ఆయన లేవనెత్తారు. వీటిపై బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రంగనాయకసాగర్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతుల అంశాన్ని ప్రస్తావిస్తూ.. కొన్ని భూముల విషయంలో అప్పటి పాలనపై ప్రశ్నలు ఉన్నాయని ఆది శ్రీనివాస్ ఆరోపించారు. జన్వాడ ప్రాంతంలో ఫామ్‌హౌస్‌కు సంబంధించి కూడా ఆయన కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు.

**22-ఏ భూములపై మరోసారి చర్చ**

సిరిసిల్ల రాజకీయాల్లో 22-ఏ భూముల అంశం కూడా కీలకంగా మారింది. పేదల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించే చర్యలు కొనసాగుతున్నాయని ఆది శ్రీనివాస్ తెలిపారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2,000 ఎకరాలకు పైగా పేదల భూములను 22-ఏ జాబితా నుంచి తొలగించినట్లు ఆయన పేర్కొన్నారు. పేదల భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. 22-ఏ నిబంధనల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హులైన పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన వివరించారు. ఇదే అంశంపై గత పాలనను లక్ష్యంగా చేసుకుని ఆది శ్రీనివాస్ విమర్శలు చేశారు.

**నేతన్నల బకాయిలపైనా ప్రస్తావన**

సిరిసిల్ల అంటే ముందుగా గుర్తొచ్చేది చేనేత రంగం. ఈ అంశాన్ని కూడా ఆది శ్రీనివాస్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. నేతన్నలకు ప్రభుత్వం అండగా ఉంటోందని చెప్పారు. చేనేత రంగానికి సంబంధించిన బకాయిల చెల్లింపులు, రుణమాఫీ, ఉపాధి కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఇటీవల సిరిసిల్ల చేనేత రంగంపై మాట్లాడుతూ దాదాపు రూ.49 కోట్ల మేర నేతన్నల రుణాలను మాఫీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# ఐదేళ్లుగా భక్తికి బండి నాగేష్ అండ..

## విగ్రహ దాతకు కమిటీ సభ్యులు ఘన సన్మానం



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** భక్తి కార్యక్రమాలకు అండగా నిలుస్తూ.. గ్రామ ఆధ్యాత్మికతకు తనవంతు సహకారం అందిస్తూ, ముందుకు సాగుతున్న గ్రామ నాయకులు బండి నాగేష్ గౌడ్ సేవలను వట్టిపల్లి గ్రామస్తులు, శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యూత్ కమిటీ సభ్యులు ఘనంగా అభినందించారు. నవరాత్రి ఉత్సవాలకు వరుసగా ఐదేళ్లుగా వినాయక విగ్రహాన్ని వితరణ చేస్తూ, ఉత్సవాల నిర్వహణకు వెన్నుదన్నుగా నిలుస్తున్న బండి నాగేష్ గౌడ్ సుమతి దంపతులకు ఘన సన్మానం నిర్వహించారు. మండలంలోని వట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యూత్ ఆధ్వర్యంలో, గత 12 సంవత్సరాలుగా నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఏటా నిర్వహించే ఈ ఉత్సవాల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ గణనాథుడిని దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలో గత ఐదు సంవత్సరాలుగా వినాయక విగ్రహాన్ని అందిస్తూ బండి నాగేష్ గౌడ్, ఉత్సవాల నిర్వహణకు తనవంతు సహకారం అందిస్తున్నారు. సోమవారం బండి నాగేష్ గౌడ్ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి, గణపతి మండపానికి చేరుకుని వినాయకుడిని దర్శించుకున్నారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులతో ఆత్మీయంగా వారు మమేకమయ్యారు. ఈ సందర్భంగా గణపతి మండపం ఆవరణలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి యూత్ కమిటీ సభ్యులు బండి నాగేష్ గౌడ్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వరుసగా ఐదేళ్లుగా వినాయక విగ్రహాన్ని వితరణ చేస్తూ, ఉత్సవాలకు సహకరిస్తున్నందుకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ, ముందుకు వస్తున్న బండి నాగేష్ గౌడ్ సేవా భావాన్ని కమిటీ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. నవరాత్రి ఉత్సవాలకు ఐదేళ్లుగా విగ్రహాన్ని అందించడం పట్ల ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భక్తి కార్యక్రమాలకు దాతల సహకారం ఎంతో విలువైనదని, ఇలాంటి సహకారం ఉత్సవాల వైభవాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి సత్యనారాయణ, గాదగోని మాస్, తుప్పరి యాదయ్య, ఎడ్ల రవి, తుప్పరి రాంబాబు, అనిల్, అభిలాష్, పోలె అనిల్ తదితరులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రామప్ప దేవాలయంను సందర్శించిన ప్రముఖ సినినటుడు తనికెళ్ళ భరణి

**వెంఖటాపూర్(రామప్ప), క్రైమ్ మిర్రర్:** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని మంగళవారం ప్రముఖ సిని నటుడు తనికెళ్ళ భరణీ దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేసి, స్వామి వారి శేషావస్త్రాలను బహుకరించారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ లు ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు రామప్పను సందర్శించడం రెండోసారి అని రామప్ప శిల్పకళ అద్భుతం అని, ఎన్ని సార్లు చూసిన తనివి తీరనది రామప్ప శిల్ప కళ అని అన్నారు. తాను రామప్ప శిల్పకళపై రాసిన ఆటగదరా శివ ఆటగదరా రామప్ప శిల్పాల అంగవైకల్యాలు పాటను గుర్తు చేసుకున్నారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిస్ట్ పోలీసులు, శ్రీనివాస్, శ్రీకాంత్, బద్రు, అరుణ్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ బడులే భవితకు బంగారు బాటలు!

### విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ... సర్పంచ్ భాస్కర్ గౌడ్.



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధనే లక్ష్యంగా విద్యార్థుల ఉజ్వల భవితకు ప్రభుత్వ బడులే బంగారు బాటలు వేస్తాయని నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన మెరుగైన విద్య ప్రమాణాలతో విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటును అందిస్తాయన్నారు.జీవితానికి బలమైన పునాది విద్య అని,ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సఫూర అమేర్ వార్డుసభ్యులు రిజ్వాన బేగం మోహిజ్, మంజుల జంగేశ్, ఉపాధ్యాయులు విజయ్ కుమార్,రజిత వివో చిత్కళ నాయకులు ముత్యాలు,జంగయ్య,బోడ మల్లేష్,బాలు,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో సందడి చేసిన హృదయ కాలేయం ఫేమ్ సంపూర్ణేష్ బాబు

### ప్యారడైజ్ మూవీ ప్రమోషన్ లో బాగంగా ఖమ్మం వచ్చిన సంపూర్ణేష్ బాబు

### సంపూర్ణేష్ బాబుకు ఘన స్వాగతం పలికిన నగర వాసులు

### అభిమానులతో కలిసి ఆయా షేర్ పాటకు డాన్స్ చేసిన సంపూర్ణేష్ బాబు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం నగరంలో హృదయ కాలేయం ఫేమ్ సంపూర్ణేష్ బాబు సందడి చేశారు. ప్యారడైజ్ మూవీ ప్రమోషన్ కోసం ఆయన ఖమ్మం వచ్చారు. ఆయనకు ఖమ్మం నగర వాసులు ఘన స్వాగతం పలికారు.అభిమానులతో కలిసి ఆయా షేర్ పాటకు ఆయన డాన్స్ చేశారు. ఇప్పటివరకు ఉన్న చేసిన సినిమాల కంటే ఇందులో తన పాత్ర భిన్నంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఖమ్మం నగర వాసులు ప్యారడైజ్ సినిమాను అందులో నటించిన ఆయన పాత్రను ఆదరించాలని ప్రజలను కోరారు. ఖమ్మం లో ప్యారడైజ్ మంచి ప్రమోషన్ కోసం పలు కార్యక్రమాలలో ఆయన పాల్గొననున్నట్లు తెలిపారు. ప్యారడైజ్ మూవీలో తన పాత్ర పేరు బిర్యానీ అని ఆయన పాత్రకు ఆ పేరు ఎందుకు వచ్చిందో తెలియాలంటే సినిమా చూడాలని అభిమానులకు సూచించారు. సంపూర్ణేష్ బాబు వెంట సోదర మూవీ ఫేమ్ సంజోష్ పకోడా హబ్ యజమాని వంశీ శరత్ డెకర్స్ ఈవెంట్ శరత్ ఖమ్మం సిటీ04 ప్రేమ్ పాల్గొన్నారు.

# కృష్ణా నది చెంతనే ఉన్నా... సాగు, తాగు నీటి కష్టాలు



### సంవత్సరాలుగా తీరని సమస్య.. ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు

### కల్మెట్ తండా తాగు,సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలి

### ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్పదు

### బీఆర్ఎస్ నేత పిల్లుట్ల రఘు హెచ్చరిక

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** కృష్ణా నది చెంతనే ఉన్నా పాలకీడు మండల గ్రామాల ప్రజలు సాగు , త్రాగు నీటి కష్టాలు తప్పడం లేదని బీఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు అన్నారు.గత కొన్ని రోజులుగా పాలకీడు మండలంలోని జాన్ పహడ్, కోమటికుంట, చెరువు తండా, కల్మెట్ తండా లతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు, రైతులు ఎదుర్కోంటున్న తాగు నీరు, సాగు నీటి ఎద్దడిపై హుజుర్నగర్ బిఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు చేపబడుతున్న పోరాటం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతు భూగర్భ జలాలు పాతాళానికి పడిపోవడంతో ప్రజలు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారనీ ఒకవైపు తాగడానికి చుక్క నీరు దొరక్క గ్రామస్తులు, గిరిజనులు అల్లాడుతుంటే.. మరోవైపు కంటికి రెప్పలా కాపాడుకున్న పంటలు నీళ్లందక కళ్ల ముందే ఎండిపోతుండటంతో రైతన్నలు గుండెలవిసేలా రోదిస్తున్నారన్నారు.బాధిత గ్రామాల్లో పర్యటించిన ఆయన, బాధితుల వద్దకు వెళ్లి వారి కష్టాలను, నీటి తిప్పలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. బోర్లలో నీరు పూర్తిగా ఇంకిపోవడం, ఎండిపోతున్న పంట పొలాలను చూసి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల అచేతనత్వం,ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే నేడు గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి దారుణమైన పరిస్థితి దాపురించిందనీ,ఎంతో కష్టపడి, అప్పులు తెచ్చి సాగు చేసిన పంటలు చేతికి వచ్చే సమయంలో నీరు లేక ఎండిపోతుంటే రైతుల కడుపు కోత వర్ణనాతీతంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కనీసం తాగడానికి స్వచ్ఛమైన నీరు దొరక్క మహిళలు, గిరిజన సోదరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని మండిపడ్డారు.తక్షణ తాగునీటి సరఫరా కోసం నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న గ్రామాలు, గిరిజన తండాలకు యుద్ధ ప్రాతిపదికన ట్యాంకర్ల ద్వారా ఉచిత తాగునీటిని అందించాలి అని పంటల రక్షణ కోసం ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు ప్రత్యామ్నాయ నీటి వనరులను సమకూర్చాలని, వ్యవసాయానికి అవాంతరాలు లేని విద్యుత్‌ను అందించాలని శాశ్వత పరిష్కారం కోసం ఉపాధి హామీ పథకం ద్వారా పూడికతీత పనులు చేపట్టడంతో పాటు చెక్ డ్యామ్‌ల నిర్మాణం చేపట్టి భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టిన భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, నిరంతర పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. అధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి ఎద్దడిని నివారించకపోతే బాధితులను ఏకం చేసి మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, రోడ్డు దిగ్బంధనాలు చేపడతామని తీవ్రంగా హెచ్చరించారు. పిల్లుట్ల రఘు చేపట్టిన ఈ క్షేత్రస్థాయి పోరాటానికి స్థానిక రైతులు, గిరిజనులు, గ్రామస్తులు బ్రహ్మరథం పడుతూ పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. తమ ఆవేదనను ఆలకించి పోరాటానికి సిద్ధమైన బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## బొక్కలగుట్ట వద్ద తీరనున్న రోడ్డు కష్టాలు

### ప్రమాదాల నివారణకు రహదారి పనులు వేగవంతం

### జాతీయ రహదారిపై అండర్‌బ్రిడ్జి, సర్వీసు రోడ్డు, 14 సెంటర్ లైటింగ్ స్తంభాలు

### పనులను పరిశీలించిన మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్

**రామకృష్ణాపూర్, సెప్టెంబరు 22 (క్రైమ్ మిర్రర్):** బొక్కలగుట్ట వద్ద జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చేపట్టిన రహదారి అభివృద్ధి పనులు వేగవంతమయ్యాయి. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ మంగళవారం బొక్కలగుట్ట--గాంధారి మైసమ్మ జాతీయ రహదారి పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించారు.బొక్కలగుట్ట నుంచి రాళ్లవాగు మీదుగా మంచిర్యాల వైపు వెళ్లే మార్గంలో సర్వీసు రోడ్డు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పోలీసు అధికారులు సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన సానుకూలంగా స్పందించడంతో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ సహకారంతో అండర్‌బ్రిడ్జి, సర్వీసు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.రాత్రివేళ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చీకటి ప్రాంతాల్లో 14 స్తంభాలతో సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు. పనులను పరిశీలించిన డీసీపీ.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ పి. రమేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ జె. శ్రీధర్, జాతీయ రహదారుల అధికారులు, బొక్కలగుట్ట సర్పంచ్ శ్రీనివాస్, బొలిశెట్టి కనకయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మూసాపేట్ కా రాజా ఘన వినాయకుడిని దర్శించుకున్న పట్నం మహేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ-బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ఆహ్వానం మేరకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, భువనగిరి నియోజకవర్గ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మూసాపేట్‌లోని కా రాజా ఘన వినాయకుడిని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వినాయక స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, చిన్నూ పాషా, మల్లేష్ యాదవ్, నయీమ్, మొహ్సిన్, అమీర్, జుబేర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ బాలాపూర్ గణేశుని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో భాగంగా, స్వామివారిని దర్శించుకోవడానికి విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మాజీ పీసీసీ అధ్యక్షులు రుద్రరాజు లకు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి విచ్చేసిన అతిథులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. విఘ్నేశుని కృపతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ ఇంచార్జీ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లెనిన్ నగర్‌లో ఘనంగా విఘ్నేశ్వరుడి లడ్డూ వేలంపాట

**కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరుడు జాఫర్ లడ్డూ దక్కించుకోవడంతో వెల్లువెత్తిన హర్షం**

**భక్తిశ్రద్ధలతో ముగిసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని లెనిన్ నగర్ కాలనీలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. లెనిన్ నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయిలుతో పాటు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో తొమ్మిది రోజుల పాటు గణనాథుడికి ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడి లడ్డూలకు నిర్వహించిన వేలంపాట కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద లడ్డూను నాగేశ్వరరావు వేలంలో దక్కించుకోగా, చిన్న లడ్డూను ముస్లిం సోదరుడు జాఫర్ కైవసం చేసుకున్నారు. కులమతాలకు అతీతంగా జాఫర్ లడ్డూను దక్కించుకోవడం కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కాలనీవాసులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ జాఫర్‌ను అభినందించారు. భక్తులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో లడ్డూ వేలంపాట ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. అనంతరం లడ్డూ దక్కించుకున్న జాఫర్‌ను నిర్వాహకులు, స్థానికులు అభినందించారు. మత సామరస్యం, సోదరభావానికి లెనిన్ నగర్ వేదికగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. వేలంపాట అనంతరం సన్నాయి వాయిద్యాల నడుమ కాలనీవాసులంతా కలిసి "జై గణేష్" నినాదాలతో గణనాథుడిని భక్తిశ్రద్ధలతో సాగనంపారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొనడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. శఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు తారా సింగ్, వనం రాజు, రవీందర్ రెడ్డి, వెంకట రాజు, తౌర్య, శేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరిట మొక్క.. పర్యావరణానికి అండ!

**జడ్పీహెచ్ఎస్ గుండాలలో ఘనంగా 'ఏక్ పేడ్ మాకే నామ్'.. తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటిన హెడ్‌మాస్టర్ చంద్రకళ**

**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లిపై గౌరవాన్ని చాటేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఏక్ పేడ్ మాకే నామ్' (అమ్మ పేరిట ఒక మొక్క) కార్యక్రమాన్ని గుండాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ చంద్రకళ.. విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, కన్నతల్లి జ్ఞాపకార్థంగా లేదా తల్లిపై ఉన్న గౌరవంతో ఒక్కొక్కరు ఒక మొక్కను నాటి, దానిని బాధ్యతగా సంరక్షించాలని ఆమె



పిలుపునిచ్చారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు చూపుతున్న ఆసక్తిని ఆమె అభినందించారు.


**"మొక్క నాటడమే కాదు.. సంరక్షణే లక్ష్యం"**

పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా విద్యార్థుల్లో అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులు సూచించారు. తల్లిపై ప్రేమకు ప్రతీకగా మొక్కను నాటి, దాని ఎదుగుదలను తల్లితో ముడిపెట్టుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై మరింత చైతన్యం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ సీఆర్పీ దేవనబోయిన లింగయ్య, సైన్స్ టీచర్ రౌతు భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సెప్టెంబర్ 27 న సందర్భంగా జిల్లా పర్యాటక అభివృద్ధి అధికారి సుమన్ చక్రవర్తి నేలకొండపల్లి మండలం బౌద్ధ స్తూపం వద్ద విద్యార్థులకు పర్యాటక దినోత్సవం విశేషత పర్యాటక కేంద్రాల ఖమ్మం జిల్లాలోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలు గురించి వివరించి విద్యార్థులలో పర్యాటక రంగం పట్ల ఆసక్తిని పురాతన స్థలాల గురించి పురావస్తు చారిత్రక ప్రదేశాల గురించి సంస్కృతిని గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యాసరచన డిబేట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రైజ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంఈఓ చలపతిరావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# రోగులే ప్రాధాన్యం..సేవలే లక్ష్యం..!!

**ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం**

**అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న కర్నెం మరియా**

**రోగులకు అండగా స్టాఫ్ నర్స్ కర్నెం మరియా**



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ సేవా కేంద్రంగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే ప్రజలకు అవసరమైన ప్రాథమిక చికిత్స, ఆరోగ్య సలహాలు, వైద్య సేవలను సిబ్బంది అందుబాటులో ఉండి అందిస్తున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారు.

**రోగుల సమస్యలకు సత్వర స్పందన**

పీహెచ్‌సీకి వచ్చే రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని వారికి అవసరమైన వైద్య సేవలను అందించడంలో సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. జ్వరం, సీజనల్ వ్యాధులు, చిన్నపాటి అనారోగ్య సమస్యలతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చే వారికి వైద్యుల సూచనల మేరకు చికిత్స అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు. రోగులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం పీహెచ్‌సీ సేవల్లో ప్రత్యేకతగా నిలుస్తోంది.

**విరామం లేకుండా సేవలందిస్తున్న స్టాఫ్ నర్స్ కర్నెం మరియా..**

పీహెచ్‌సీలో స్టాఫ్ నర్స్ కర్నెం మరియా రోగులకు అందుబాటులో ఉంటూ తన విధులను అంకితభావంతో నిర్వహిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. పీహెచ్‌సీకి వచ్చే రోగుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడంతో పాటు అవసరమైన ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు. రోగుల పట్ల ఓపికగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన సూచనలు అందిస్తూ నిరంతరం సేవలందిస్తున్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండటం ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా సేవలు అంబట్‌పల్లి పీహెచ్‌సీలో వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగానే ప్రాథమిక వైద్య సేవలు పొందేలా పీహెచ్‌సీ కీలకంగా మారింది. అవసరమైన సందర్భాల్లో రోగులను ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించేందుకు తగిన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తున్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేలా సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

## ఉపాధ్యాయ సేవలకు అరుదైన గౌరవం.. జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్న వెంకటేష్

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండలం లెంకలపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాల ఉపాధ్యాయుడు, గ్యార వెంకటేష్ జిల్లా బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికై సత్కారం అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ చేతుల మీదుగా



వెంకటేష్ అవార్డును అందుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు, వెంకటేష్ చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యాభివృద్ధిలో ఆయన అందిస్తున్న సేవలకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడం పట్ల, వెంకటేష్‌కు తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం మరింత బాధ్యతతో పనిచేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని వెంకటేష్ పేర్కొన్నారు.



# బాలాపూర్ గణనాథుడి సన్నిధిలో బీఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు

**పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, లక్ష్మీ నర్సింహ్మారెడ్డి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాల్లో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టు, సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు జైపాల్ యాదవ్, లక్ష్మీ నర్సింహ్మారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి, బాలాపూర్ గణపతి ప్రసిద్ధ లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, సభ్యులు వంగేటి లక్ష్మారెడ్డి, చిగురింత శ్రీరాంరెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, సంపత్, మున్నా, స్నికిత్‌రెడ్డి, భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ లడ్డూకు 35వేలు పలికిన వేలం పాట

**వేలం పాటలో లడ్డూ దక్కించుకున్న మాజీ సర్పంచ్ సుశీలలక్ష్మణ్ నాయక్**



**దేవరకొండ (క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా దేవరకొండ పరిధిలోని, కొర్ర టాక్రు తండాలో కొర్ర యూత్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, గణేష్ మండపం వద్ద లడ్డూ వేలం పాటను ఉత్సాహంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద,నవరాత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గణేష్ లడ్డూను వేలం వేశారు. వేలం పాటలో స్థానికులు, యువకులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటాపోటీగా సాగిన వేలం పాటలో 35వేల 116 రూపాయలకు, గణపతి లడ్డూను జాటావత్ తండా మాజీ సర్పంచ్ సుశీల లక్ష్మణ్ నాయక్ దక్కించుకున్నారు. దీనితో నిర్వాహకులు, భక్తులు వారిని అభినందించారు. గణేష్ లడ్డూ వేలం పాటలో వచ్చిన మొత్తాన్ని, ఉత్సవాల నిర్వహణకు, మండపం ఏర్పాటుకు వినియోగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేలం పాట కార్యక్రమం సందర్భంగా తండాలో సందడి వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లడ్డూ వేలం పాట విజయవంతంగా ముగియడంతో కొర్ర యూత్ బ్రదర్స్ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# గణనాథునికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జీహెచ్ఎంసీ పరిధిలోని జిల్లేలగూడలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ ఆర్గనైజర్లు పోరెడ్డి వంశీధర్ రెడ్డి, సిద్దాల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నవయుగ యూత్ సభ్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నవయుగ యూత్ సభ్యులను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్కల కామేష్ రెడ్డి, సప్పిడి జంగారెడ్డి, పోరెడ్డి భాస్కర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సిద్దాల భరత్, బీరప్ప, సిద్దాల లావణ్య, దీప్ లాల్ చౌహాన్, భూపేష్, అవినాష్, లత, బాలరాజ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి




**క్రైమ్ మిర్రర్,మంగపేట:** వినాయక నిమజ్జన శోభాయాత్రను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై టీ.వీ.ఆర్.సూరి మండలంలోని గణేశ్ మహోత్సవ కమిటీ సభ్యులకు సూచించారు.నేడు జరగనున్న గణపతి నిమజ్జనం సందర్భంగా మండలంలోని గణేశ్ మహోత్సవ కమిటీ సభ్యులకు మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై సూరి మాట్లాడుతూ మండలంలోని గోదావరిలో వినాయక నిమజ్జనానికి అధికారికంగా ఎక్కడా అనుమతి లేదని ఏటూరునాగారం మండలంలోని ముళ్ళకట్ట వంతెన వద్ద నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. విగ్రహాలను తీసుకువెళ్లే వాహనాలపై మద్యం మత్తులో ఉన్నవారిని అనుమతించవద్దని వాహనాలపై పరిమితికి మించి వెళ్ళకూడదన్నారు.వినాయక నిమజ్జన శోభాయాత్ర సమయంలో రెచ్చగొట్టే నినాదాలు చేయడం,మత స్థలాల దగ్గర ఊరేగింపులను ఆపడం వంటివి చేయవద్దని నిమజ్జన యాత్రను ప్రతీ ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఎవరు కూడా ఇతర భక్తులకు కానీ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించవద్దని,ఊరేగింపు సమయంలో కరెంటు తీగలను గమనించి వాహనాన్ని నడపాలని, నిమజ్జనానికి ఊరేగింపుగా వెళ్లేటప్పుడు రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయకూడన్నారు. వాహనాలకు తగిన దారి ఉండేలా ఉత్సవ కమిటీ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నేడు జరగనున్న నిమజ్జన కార్యక్రమానికి పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు నిర్వహించనున్నామని తెలిపారు. విగ్రహాల దగ్గర మద్యం సేవించి నృత్యం చేసినా,డీజే సౌండ్ సిస్టం పెట్టినా, భక్తులు పట్ల అమర్యాదగా ప్రవర్తించినా,చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా పోలీసు శాఖ తీసుకునే క్రిమినల్ చర్యలకు బాధ్యులవుతారని ఎటువంటి చిన్న తప్పు జరిగినా కమిటీని బాధ్యులుగా చేయవలసి వస్తుందని హెచ్చరించారు.ఎలాంటి అపశృతులు చోటు చేసుకోకుండా,శాంతియుతంగా వినాయకుడి నిమజ్జనం పూర్తి చేసుకోని వినాయకుని ఆశీస్సులు అందరికీ ఉండాలని అన్నారు.

# నీటి సంపులో పడి 13 ఏళ్ల బాలుడు మృతి...

## మేకలను రక్షించబోయి మృత్యువాత.

## వలస కుటుంబంలో విషాదం.



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మేకలను రక్షించేందుకు ప్రయత్నించిన ఓ బాలుడు ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మృతి చెందిన విషాద ఘటన కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ శివారులో సోమవారం చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూత్పూర్ మండలం కొర్రపంపు తండాకు చెందిన కాట్రావత్ దేవి కుటుంబ సభ్యులు కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి వ్యవసాయ పొలాన్ని కౌలు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. దేవి తన 13 ఏళ్ల కుమారుడు కాట్రావత్ హనుమంతు మేకలు మేపేందుకు పొలం దగ్గరికి పంపించింది. సుమారు ఒంటి గంట సమయంలో మేకలు వ్యవసాయ పొలంలోని నీటి సంపులో పడిపోయాయని,వాటిని బయటకు తీసేందుకు బాలుడు హనుమంతు సంపులోకి దిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలుడికి ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు వెల్లడించారు.ఈ ఘటనపై మృతుడి తల్లి కాట్రావత్ దేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ నరహరి తెలిపారు.

# ఘనంగా నాయినేని చంద్రకాంత రావు జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** వివేక నంద నగర్ డివిజన్ యువ నాయకుడు ఎన్ చంద్రకాంతరావు జన్మదినం సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి చంద్రకాంత రావు కి శాలువా తో సన్మానం చేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జె పురంధర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రకాంతరావు ఇలాంటి జన్మదిన వేడుకలు 100 వసంతాలు జరుపుకోవాలని దీవిస్తూ ప్రజలలో ఎల్లవేళలా ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూ ఉండాలని, వారికి భగవంతుడు అష్ట ఐశ్వర్యాలు, ఆరోగ్యంతో ఉండాలని ఎల్లప్పుడూ ప్రజలతో కలిసిమెలిసి చిరునవ్వుతో ఉండాలని, రాజకీయంగా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, సూర్యనారాయణ, నాని, సంజీవరెడ్డి తదితరులు పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కూకట్‌పల్లి 5వ ఫేజ్, బాలానగర్ డివిజన్‌లో సంజీవయ్య కాలనీలో వినాయకుడిని దర్శించుకున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్





**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి 5వ ఫేజ్, బాలానగర్ డివిజన్‌లో గల సంజీవయ్య కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడిని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ మంగళవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

## నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ నిఘా ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పటిష్ఠ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ డైవర్షన్లు, నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 6,184 గణేష్ విగ్రహాలు ఏర్పాటు కాగా, నిమజ్జన కార్యక్రమానికి సుమారు 1000 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తులో నియమించినట్లు చెప్పారు. విగ్రహాల ఎత్తును బట్టి ప్రత్యేక నిమజ్జన మార్గాలను నిర్దేశించారు. 10 అడుగుల లోపు విగ్రహాలను బతుకమ్మ కుంట, వల్లభరావు చెరువులో నిమజ్జనం చేయాలని, 10 అడుగులకు పైగా ఉన్న విగ్రహాలను క్లాక్‌టవర్, రామగిరి, పానగల్ ఫ్లైఓవర్, తిప్పర్తి, వేములపల్లి మీదుగా వేములపల్లి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశానికి తరలించాలని సూచించారు. సెయింట్ ఆల్ఫోన్సస్ స్కూల్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉన్నందున, 10 అడుగులకు పైగా ఎత్తున్న విగ్రహాలను 14వ మైలు, హాలియా వైపు అనుమతించబోమన్నారు.ప్రధాన రహదారులు, పట్టణాలు, కాలనీల్లోని సీసీటీవీ కెమెరాలను జిల్లా పోలీస్ కార్యాలయ, కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించి 24 గంటలూ శోభాయాత్రను పర్యవేక్షించనున్నారు. ఇప్పటికే గణేష్ మండపాలు, విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేసి, కేటాయించిన నెంబర్లతో పర్యవేక్షణ చేపడుతున్నారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీస్ పికెట్లు, ఫ్లడ్‌లైట్లు, క్రేన్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో పాటు ఏఆర్, స్పెషల్ పార్టీ సిబ్బంది కూడా విధుల్లో ఉండనున్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో శోభాయాత్ర సందర్భంగా పూల్ చౌరస్తా, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, క్లాక్‌టవర్, పుల్లారెడ్డి సెంటర్, రామాలయం, చందమామ టవర్, పానగల్ మీదుగా ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేశారు. ఈ నెల 23న హాలియా, దేవరకొండ నుంచి హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను జేఎం గౌడ్ ఎక్స్ రోడ్డు, ఈద్గా, మునుగోడు బైపాస్, గిరిక బావిగూడెం, ఐటీ టవర్ మీదుగా మళ్లించనున్నారు. మిర్యాలగూడ--హైదరాబాద్ వాహనాలను తిప్పర్తి, నకిరేకల్, నార్కట్‌పల్లి మీదుగా, హైదరాబాద్--మిర్యాలగూడ వాహనాలను అదే మార్గంలో మళ్లించనున్నారు. హైదరాబాద్ నుంచి హాలియా, దేవరకొండ వెళ్లే వాహనాలను ఐటీ హబ్, మునుగోడు బైపాస్, ఈద్గా, జేఎం గౌడ్ ఎక్స్ రోడ్డు మీదుగా మళ్లిస్తారు. దేవరకొండ--మిర్యాలగూడ వాహనాలను డీఈఓ కార్యాలయం నుంచి మళ్లించేలా చర్యలు చేపట్టారు. నిమజ్జనంలో డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. బాణాసంచా కాల్చరాదని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ఆల్కహాల్ మీటర్లతో, తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. విగ్రహాల తరలింపు వాహనాలను ముందుగానే తనిఖీ చేయించుకోవాలని, నిమర్జన ప్రాంతాలకు చిన్న పిల్లలను తీసుకురావద్దని సూచించారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని, షీ టీమ్స్ నిఘా కొనసాగుతుందని చెప్పారు. పిల్లలు తప్పిపోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. జీరో యాక్సిడెంట్--జీరో ఇన్సిడెంట్ లక్ష్యంతో నిమజ్జన ఏర్పాట్లు చేపట్టామని ఎస్పీ పవార్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని ఆయన కోరారు.

# హైదర్ నగర్ టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి వేడుకలు

## భక్తిశ్రద్ధలతో గణనాథునికి పూజలు నిర్వహించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్. చలపతిరావు



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని వాటర్ వర్క్స్ సమీపంలో టాటా మ్యాజిక్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆర్. చలపతిరావు ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు. ఈ సందర్భంగా కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం టాటా మ్యాజిక్ ఆటో యూనియన్ అధ్యక్షుడు పుల్లయ్య పటేల్ చలపతిరావు ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**భక్తులకు అన్నప్రసాద వితరణ**

మండపాల నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు చలపతిరావు ప్రారంభించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకుంటున్నానని తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు కాలనీల్లో ఐక్యత, సోదరభావాన్ని చాటుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కుల్ల సోమయ్య పటేల్, ప్రభాకర్ రెడ్డి, నర్సింగరావు, నరేష్ , జానయ్య, మహిపాల్, గుద్దేటి వెంకన్న పటేల్, ప్రశాంత్ రెడ్డి, అశోక్ పటేల్, యాకయ్య పటేల్, ఉపేందర్ పటేల్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బి రోడ్ నెం.5లో ఘనంగా వినాయక నవరాత్రోత్సవాలు

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, కెపిహెచ్బి రోడ్ నంబర్ 5లో వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన గణేష్ మంటపం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక నాయకులు, ప్రముఖులు కొండల్, రాజి రెడ్డి, నలిని కుమార్, కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన (మహా అన్నదాన) కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వయంగా ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మాట్లాడుతూ సిద్ధిబుద్ధుల ప్రదాత అయిన ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన కొండల్ కి, ఉత్సవ కమిటీ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, బోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్, గోపాల్ కృష్ణ, నీరజ్ కుమార్,స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గణనాథుడికి ప్రత్యేక పూజలు...అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, సంజీవయ్య కాలనీ, రాజు కాలనీ, వినాయక్ నగర్ ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుడి విగ్రహాలను మంగళవారం మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, మండపాల కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# డిజిటల్ ఇండియా పేరుతో డిజిటల్ యూపీఐ చెల్లింపులపై రుసుముల భారాన్ని మోపొద్దు

ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి.గోవిందరావు డిమాండ్.

కేంద్ర ప్రభుత్వం యూపీఐపై కొత్త వ్యాపారి రుసుము విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రతిఘటిస్తాం.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిండ్ల. శ్రీనాథ్ రెడ్డి చింతల.రమేష్ లు హెచ్చరిక.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో సంతకాల సేకరణ.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ప్రజల నుండి వ్యతిరేకత, ఏఐవైఎఫ్ కార్యక్రమానికి విశేష స్పందన.

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** దేశంలో సామాన్య ప్రజలు, యువత, విద్యార్థులు, కార్మికులు, చిన్న వ్యాపారుల రోజువారీ జీవితంలో భాగమైన ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ (యూపీఐ)పై కొత్త వ్యాపారి రుసుముల (ఎండీఆర్)భారానీ మోపొద్దని, నిర్ణయాన్ని ఎన్నకు తీసుకోకపోతే ప్రతిఘటిస్తాం అన్ని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి.గోవిందరావు,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మామిండ్ల. శ్రీనాథ్ రెడ్డి,చింతల.రమేష్ లు కేంద్ర ప్రభుత్వని హెచ్చరించారు.అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో "యూపీఐ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని" డిమాండ్ చేస్తూ స్థానిక కొత్త బస్టాండ్ ఆవరణలో ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి కొండపర్తి.గోవిందరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధానం ప్రకారం ?2,000కు మించిన వ్యక్తి--వ్యాపారి లావాదేవీలపై 0.4 శాతం వ్యాపారి రుసుము, ?75,000 లేదా అంతకంటే ఎక్కువ లావాదేవీలపై ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా ?300 వరకు వర్తిస్తుందన్నారు. వ్యక్తి, వ్యక్తి లావాదేవీలు, ?2,000 వరకు వ్యాపారి లావాదేవీలు ఉచితంగానే కొనసాగుతాయని ప్రభుత్వం చెబుతోందని,అయితే ఈ కొత్త రుసుము విధానం వల్ల భవిష్యత్తులో చిన్న



వ్యాపారులు, స్వయం ఉపాధి పొందుతున్న యువతపై పడే ఆర్థిక ప్రభావంపై స్పష్టమైన హామీ, పారదర్శకత అవసరమన్నారు. ప్రభుత్వం ప్రకారం మొత్తం వ్యాపారి లావాదేవీల్లో సుమారు 96 శాతం ప్రభావితం కావని, అయినప్పటికీ మిగిలిన లావాదేవీలపై రుసుము విధించే విధానాన్ని ప్రజా ప్రయోజనాల కోణంలో సమీక్షించాలన్నారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు మామిండ్ల. శ్రీనాథ్ రెడ్డి,చింతల.రమేష్ లు మాట్లాడుతూ యూపీఐ ప్రజల సౌకర్యం కోసం నిర్మించిన డిజిటల్ ప్రజా మౌలిక వసతి, రుసుముల విస్తరణకు మార్గంగా మారకూడదు అని ఏఐవైఎఫ్ స్పష్టం చేస్తోందన్నారు.వ్యాపారులపై విధించే రుసుమును వినియోగదారులపై అదనపు భారంగా బదిలీ చేయకుండా కఠినమైన పర్యవేక్షణ ఉండాలన్నారు. చిన్న దుకాణదారులు, వీధి వ్యాపారులు, యువత, విద్యార్థులు ఎలాంటి పరోక్ష భారానికి గురికాకుండా చూడాలని, యూపీఐ రుసుముల విధానం, వాటి పంపిణీ, భవిష్యత్ మార్పులపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేశారు . ప్రభుత్వం ఇప్పటికే వ్యాపారి రుసుమును వినియోగదారులపై బదిలీ చేయకూడదని బ్యాంకులకు సూచించిందని , యూపీఐ అనువర్తనాలు అదనపు లేదా దాచిన రుసుములు విధించకుండా నిబంధనలు పెట్టినట్లు తెలిపిందన్నారు .ఈ రక్షణలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కచ్చితంగా అమలు కావాలని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తోందన్నారు. ప్రజల డిజిటల్ చెల్లింపులు, ప్రజల ప్రయోజనాల కోసమే వుండాలన్నారు. రుసుముల భారానికి కాదు అనే నినాదంతో పారదర్శకమైన, అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ చెల్లింపు వ్యవస్థ కోసం ప్రజా చర్చను ముందుకు తీసుకెళ్లాలని ఏఐవైఎఫ్ పిలుపునిస్తోందన్నారు.కేంద్ర ప్రభుత్వం యూపీఐపై కొత్త వ్యాపారి రుసుము విధానాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రతిఘటిస్తాం అన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాలు పోటు.కళావతి, ఏ.ఐ.ఎస్.ఎఫ్ మాజీ జాతీయ నాయకులు శివ రామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మామీడాల కిరణ్, యంగ్ ఉమెన్ నాయకురాలు బొప్పి. ఉమా, నగర కార్యదర్శి చిర.కృష్ణ ప్రసాద్, జిల్లా నాయకులు రెడిబోయిన. సతీష్, నరేష్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్ గణనాధుని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో కాంగ్రెస్ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సిడబ్ల్యుసి మెంబర్ గిడుగురాజు రుద్రమరాజు, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావత్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచెన్నగారి లక్ష్మారెడ్డి, పిసిసి సెక్రెటరీ ఎల్మేటి అమరేందర్ రెడ్డి, మరియు రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ పాల్గొని అ గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవా కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి వీరిని శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

## ఓల్డ్ సిటీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం

**కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండాలి: ఎండి ఖలీల్**

**వినాయకుడి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాద వితరణ.. భారీగా తరలివచ్చిన భక్తులు**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** గుండాల మండల కేంద్రంలోని ఓల్డ్ సిటీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద మంగళవారం ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి ఖలీల్, 9వ వార్డు సభ్యుడు శ్రీరాములు, ఉదయ్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ కార్యక్రమంతో వినాయక మండపం వద్ద సందడి నెలకొంది.ఈ సందర్భంగా ఎండి ఖలీల్ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సామాజిక ఐక్యతకు దోహదపడాలని పేర్కొన్నారు.

**"అన్నప్రసాద దాతలకు సన్మానం"**

అన్నదాన కార్యక్రమానికి సహకరించిన అన్నప్రసాద దాతలను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి వారి సేవలను అభినందించారు.కార్యక్రమంలో గిరి, కత్తుల శ్రీనివాస్, ఆవుల శివకుమార్, మధు, రాజు, సతీష్, నితీష్, ఉమేష్‌తో పాటు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో పలు వినాయక మండపాలను దర్శించుకున్న జగదీశ్వర్ గౌడ్, పట్వారి శశిధర్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని "పలు గణేష్ మండపల" కమిటీ సభ్యులు, కాలనీవాసుల ఆహ్వానంమేరకు ముఖ్య అతిథులుగా "శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారీ శశిధర్ గణేష్ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక డివిజన్ సీనియర్ నాయకులు, కాలనీ పెద్దలు, భక్తులతో కలిసి జగదీశ్వర్ గౌడ్ గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తి, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు. గణేష్ మండపాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, స్థానికులు సమన్వయంతో కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. నిమజ్జనం సమయంలో కుడా తగిన జాగ్రత్తలు తీస్కొని సురక్షితంగా ఉండాలి కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువ నాయకులు, కాలనీవాసులు, మహిళలు, భక్తులు, టీం పట్వారీ, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





## సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఘనంగా బొజ్జ గణపయ్య లడ్డూ వేలంపాట

**రూ.2,75,1156 లక్షలకు దక్కించుకున్న కూరుకోండల శ్రీనివాస్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలోగల సంస్కృతి అవెన్యూస్ కాలనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నవరాత్రుల సందర్భంగా గణనాథుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు భక్తులకు దర్శనమిచ్చిన గణనాథుడి లడ్డూను నవరాత్రుల ముగింపు సందర్భంగా నిర్వహించిన వేలం పాటలో రూ.2,75,116 లక్షలకు కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ లడ్డూ వేలం పాట ఉత్సాహభరితంగా సాగింది. కోరుకొండ శ్రీనివాస్ కుటుంబ సభ్యులు లడ్డూను దక్కించుకోవడంతో నిర్వాహకులు, స్థానిక భక్తులు వారికి అభినందనలు తెలిపారు. అనంతరం గణేష్ మండపం వద్ద నుండి సన్నాయి వాయిద్యాలతో కాలనీవాసులు అందరు కలిసి ఉత్సాహపరితంగా జై గణేష్ అంటూ నినాదాలు చేస్తూ వారి ఇంటి వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## రాంగ్ రూట్‌లో వెళ్లిన ఆరు బైక్‌లు, కారు సీజ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తున్న వాహనాలపై నార్సింగి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. గండిపేట్ మెయిన్ రోడ్డులోని డీఎస్ఆర్ అపార్ట్‌మెంట్ గల్లి వద్ద ఎస్సై రాజేష్, సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తూ ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలు ఉల్లంఘించిన ఆరు మోటార్‌సైకిళ్లు, ఒక హ్యుందాయ్ ఐ10 కారును సీజ్ చేశారు. అనంతరం వాటిని నార్సింగి లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి తదుపరి చర్యల కోసం అప్పగించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి రాంగ్ రూట్‌లో ప్రయాణించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలను సీజ్ చేసి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఇతరులకు ఇబ్బంది, ప్రమాదం కలగకుండా బాధ్యతగా ప్రయాణించాలని సూచించారు.

## హైదర్‌గూడలో ఘనంగా గణేష్ ఉత్సవాలు..



**రూ.32,500లకు లడ్డూ ఎర్ర గోవర్ధన్ సొంతం**

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ డివిజన్‌లో శ్రీ సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. భక్తులు, కాలనీ వాసులు ఆసక్తిగా పాల్గొన్న ఈ వేలంలో ఎర్ర గోవర్ధన్ రూ.32,500లకు శ్రీ సిద్ధి వినాయక స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూ వేలం సందర్భంగా భక్తులు గణపతి బప్పా మోరియా నినాదాలతో సందడి చేశారు. గణనాథుడి ఆశీస్సులతో కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ లడ్డూను దక్కించుకున్న గోవర్ధన్‌కు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక యూత్ సభ్యులు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా వాసుల సహకారంతో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఉత్సవాల విజయవంతానికి సహకరించిన భక్తులు, యువత, మహిళలు, కాలనీ పెద్దలు, దాతలు, స్థానికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీనివాస నగర్‌లో ఘనంగా గణేష్ ఉత్సవాలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని కాలనీ వాసుల సహకారంతో శ్రీనివాస నగర్ కాలనీలో ఏడు రోజుల పాటు గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చిన్నారులు, మహిళలు, యువతతో పాటు కాలనీ వాసుల కోసం వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, కలరింగ్, క్లే మోడలింగ్, ఆటల పోటీలు నిర్వహించగా, మహిళలు, యువత ఆధ్వర్యంలో నృత్యాలు, పాటలు, భజనలు తదితర కార్యక్రమాలు అలరించాయి. హోమం, సామూహిక హారతులు, అన్నప్రసాద వితరణ వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. గణేష్ లడ్డూ వేలంలో శ్రీకాంత్ దంపతులు రూ.2,11,000లకు లడ్డూను సొంతం చేసుకున్నారు. అలాగే రత్నాకర్ దంపతులు రూ.21,000లకు స్వామివారి కండువాను స్వీకరించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. 'గణపతి బప్పా మోరియా' నినాదాలతో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఉత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన కాలనీ పెద్దలు, మహిళలు, యువత, చిన్నారులు, దాతలు, స్పాన్సర్లు, కాలనీ వాసులందరికీ శ్రీనివాస నగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ--2026 కృతజ్ఞతలు తెలిపింది.

# వినాయక నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి

## డీజేలపై పరిమితులు.. నిర్దేశిత మార్గాల్లోనే ఊరేగింపు

## పీస్ కమిటీ సమావేశంలో ఎస్సై జాడీ శ్రీధర్ సూచనలు





**రామకృష్ణాపూర్, సెప్టెంబరు 22 (క్రైమ్ మిర్రర్) :** వినాయక నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించాలని ఎస్సై జాడీ శ్రీధర్ సూచించారు. నిమజ్జన ఊరేగింపుల నేపథ్యంలో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో వివిధ గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నిమజ్జన ఊరేగింపుల్లో నిర్వాహకులు పోలీసుశాఖకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. పరిమితికి మించి శబ్దాలు చేసే డీజే సిస్టమ్‌లకు అనుమతి లేదని, నిర్ణీత శబ్ద పరిమితిలోనే స్పీకర్లు వినియోగించాలని స్పష్టం చేశారు. ఎలాంటి గొడవలకు తావులేకుండా సంయమనంతో వేడుకలు నిర్వహించాలని సూచించారు. పోలీసుశాఖ సూచించిన మార్గాల్లోనే నిమజ్జన ఊరేగింపులు నిర్వహించాలని, నిర్ణీత సమయంలోగా నిమజ్జన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల వద్ద ముందస్తుగా పటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఉత్సవ కమిటీలు, ప్రజలు పోలీసులకు సహకరించి నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

## ఆనందోత్సాహాల మధ్య గణేష్ నిమజ్జనం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు వద్ద గణేష్ నిమజ్జనాలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగుతున్నాయి. భక్తులు గణనాథుడి విగ్రహాలను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేస్తున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సైతం ఉత్సాహంగా పాల్గొంటున్నారు. షణ్ముకి అనే చిన్నారి తన తాతయ్య శంకర్‌గౌడ్‌తో కలిసి గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని సందడి చేసింది. చిన్నారులు, పెద్దలు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు.

## మహంకాళి నగర్ లో గత 15 రోజులుగా నీటి కష్టాలు అనుభవిస్తున్న స్థానిక ప్రజలు

### త్రాగునీటి సమస్యను పరిష్కరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్, శంశిగుడా ప్రధాన రహదారి పక్కన హెచ్పి పెట్రోల్ పంప్ వెనకాల మంజీర నీరూ పదిహేను రోజులుగా రాక తీవ్ర ఇబందులు పడున్నామని స్థానికులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన అక్కడికి వెళ్లి సంబంధిత మేనేజర్ కు కాల్ చేసి లైన్ మన్ దిశల్ ను పిలిచి దగ్గరుండి నీటిని విడుదల చేయించారు. ఈసందర్భంగా జిల్లా గణేష్ లైన్ మన్ దిశల్ తో మాట్లాడుతూ గత నెల క్రితం కూడా ఇలాగే చేశావని అప్పుడు డీజిఎం, మనేజర్ కు కాల్ చేయడంతో సమస్యను పరిష్కరించబడింది. కానీ మల్లి ఇప్పుడు పునరావృతం కావడం మంచిది కాదని, స్థానికులు నీటి విడుదల విషయంలో కాల్ చేసిన సరియైన సమాధానం ఇవ్వకపోవడం సరైన పద్ధతి కాదని, ప్రవర్తన మార్చుకొని నీటి విడుదల విషయంలో ఎలాంది అలసత్వం ప్రదర్శించకుండా వారికి కేటాయించిన సమయంలో నీటిని విడుదల చేయాలని, లేని పక్షంలో స్థానిక ఎమ్మెల్యే గాంధీ పిర్యాదు చేసి చేర్యాతీసుకునే విదంగా చేసుకోవద్దని హెచ్చరించారు.

## కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లో పలు వినాయక మండపాలను సందర్శించిన శేఖర్ ముదిరాజ్

### అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించిన మాజీ ఉపసర్పంచ్





**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో భక్తులు, యువజన సంఘాలు, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నీరుడు శేఖర్ ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ వినాయక మండపాలకు వెళ్లి విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు, భక్తులు శేఖర్ ముదిరాజ్ గారికి ఘనంగా స్వాగతం పలికారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కిస్మత్‌పూర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ప్రత్యేకంగా ప్రార్థించారు. అనంతరం వివిధ వినాయక మండపాల వద్ద ఉత్సవ కమిటీలు, స్థానిక భక్తులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించి, అన్నదాన కార్యక్రమం యొక్క ప్రాధాన్యతను చాటిచెప్పారు. పండుగ సందర్భంగా భక్తులకు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా శేఖర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వినాయక చవితి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, సేవాభావాన్ని పెంపొందించేలా ఉండాలని అన్నారు. ప్రతి సంవత్సరం కిస్మత్‌పూర్ 122 డివిజన్‌లో వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. వినాయక మండపాల నిర్వాహకులు, యువత, మహిళలు, భక్తులు సమష్టిగా పనిచేస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ముఖ్యంగా అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తున్న ఉత్సవ కమిటీలను అభినందించారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఉత్సవాలను ప్రశాంతంగా, సోదరభావంతో జరుపుకోవాలని శేఖర్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి సీనియర్ నాయకులు పవన్ సాయి, సాయి యాదవ్, ఈగ లక్ష్మణ్, కిరణ్ ముదిరాజ్, గణేష్, వెంకటేశ్, నవీన్, మల్లేష్, హరీష్, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక యువత, భక్తులు, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వినాయకుడికి అన్నప్రసాద వితరణ.. భారీగా తరలివచ్చిన భక్తులు

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణంలోని ఇందిరానగర్ రోడ్ నంబర్ 8లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక చతుర్థి సందర్భంగా మంగళవారం రాత్రి అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జంపుల మంజుల పర్వతాలు దంపతుల సౌజన్యంతో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. వినాయక స్వామి ఆశీస్సులతో కల్వకుర్తి పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాలనీవాసులు భాస్కర్, గోపి, శ్రీను, వెంకట్, ప్రశాంత్, మోహన్ రెడ్డి, చింటూ, మల్లేష్, తిరుపతయ్య భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాలాపూర్ గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** బాలాపూర్ గణేష్ మండపం నిర్వాహకుల ఆహ్వానం మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహారెడ్డి గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తున్న బాలాపూర్ మండపం నిర్వాహకులను అభినందించారు. ఈ ఏడాది బాలాపూర్ గణేష్ మండపాన్ని పూరీ జగన్నాథ ఆలయ నమూనాలో ప్రత్యేకంగా తీర్చిదిద్దడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎన్. ధనుంజయ, దూడల వెంకటేష్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్ మహేందర్ రెడ్డి, జీవన్ గౌడ్, కళ్లెం లక్ష్మారెడ్డి, జగదీష్, కోట పవన్ కుమార్ నేత,యాంజల శేఖర్ నేత, బోనకుర్తి రాము నేత, విజయ్, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీలో వారం రోజుల బూట్‌క్యాంప్



గండిపేట(క్రైమ్ మిర్రర్): మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ)లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ)పై వారం రోజుల బూట్‌క్యాంప్ ప్రారంభమైంది. ఎంజీఐటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ విభాగాల ఆధ్వర్యంలో ఎన్ ఐ ఈ ఎల్ ఐ టి, కాలికట్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సైన్స్ 3వ, 7వ సెమిస్టర్ విద్యార్థులు పాల్గొంటున్న ఈ శిక్షణలో సెన్సర్లు, ఎంబెడెడ్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్, క్లౌడ్ ప్లాట్‌ఫార్మ్‌లు తదితర అంశాలపై నిపుణులు ప్రాక్టికల్, హ్యాండ్స్-ఆన్ శిక్షణ అందిస్తున్నారు. ఈ బూట్‌క్యాంప్ ద్వారా విద్యార్థులకు ప్రస్తుత సాంకేతిక రంగ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు పెంపొందడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభిస్తుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని డా. విజయలక్ష్మి, డా. రమాబాయి, కోఆర్డినేటర్ డా. ఎం. రుద్ర కుమార్ సమన్వయం చేస్తున్నారు.

# అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు

## భవన అనుమతుల ప్రదర్శన తప్పనిసరి..

## నార్సింగి సర్కిల్--45లో హైకోర్టు ఆదేశాల అమలు



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్--45 పరిధిలో అనధికార నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. భవన నిర్మాణ అనుమతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, నిర్మాణ స్థలాల్లో సంబంధిత అనుమతి పత్రాలను ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించడం తప్పనిసరి చేశారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిర్మాణదారులు, భవన యజమానులు, డెవలపర్లు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ భవన నిర్మాణ అనుమతి, ప్రొవిజనల్ సర్టిఫికెట్ తదితర సంబంధిత పత్రాలను నిర్మాణ స్థలంలో ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలను నిర్మాణ స్థలంలో ప్రదర్శించని సందర్భాల్లో నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. 75 చదరపు గజాల కంటే తక్కువ స్థలాలకు భవన అనుమతి అవసరం లేని సందర్భాల్లో కూడా సంబంధిత ప్రొవిజనల్ సర్టిఫికెట్‌ను నిర్మాణ స్థలంలో ప్రదర్శించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణంలో ఉన్న భవనాలను తనిఖీ చేసి, మంజూరైన ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణ పనులు జరుగుతున్నాయా లేదా పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. చెల్లుబాటు అయ్యే అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం, మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేయడం, సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానాన్ని దుర్వినియోగం చేయడం వంటి చర్యలను ఉపేక్షించబోమని అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యంగా 75 చదరపు గజాలకు పైబడిన స్థలాలను చిన్న చిన్న భాగాలుగా విభజించి భవన అనుమతి నిబంధనలను తప్పించుకునే ప్రయత్నాలను అడ్డుకుంటామని తెలిపారు. భవన యజమానులు, నిర్మాణదారులు, డెవలపర్లు, లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ మున్సిపల్ అధికారులకు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ సూచించారు. ప్రతి నిర్మాణం చెల్లుబాటు అయ్యే అనుమతులతో, మంజూరైన భవన నిర్మాణ ప్లాన్‌కు అనుగుణంగానే చేపట్టాలని కోరారు. నిబంధనలు పాటించని నిర్మాణాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి సర్కిల్ మణికొండ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీలోని ప్రసిద్ధ గోల్డెన్ టెంపుల్ సమీపంలో శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాలమూరు శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తి, సేవాభావంతో కొనసాగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు చంద్రకాంత్ గౌడ్, బబ్లు, శ్రీనివాస్ చారి, ఆదిత్య, పుప్పాల శ్రీనివాస్ రావు, కిరణ్ కుమార్, గోవింద్, వల్లభనేని శ్రీనివాసరావు, అందె లక్ష్మణ్ రావు, రమేష్, మన్మథ తదితరులు పాల్గొన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని వారు తెలిపారు.

# మయోరా ఇండియాలో చారిత్రాత్మక వేతన ఒప్పందం

## 15 ఏళ్ల కంపెనీ చరిత్రలో తొలిసారి రూ.10,800 వేతన పెంపు

## ఏడాదికి రెండు నెలల జీతం సమానంగా ప్రోత్సాహక బోనస్

## బీఆర్‌టీయూ యూనియన్ పట్టుదలతో కార్మికులకు ప్రయోజనం



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 22 (క్రైమ్ మిర్రర్) :** పారిశ్రామిక ప్రాంతంగా ఉన్న గుండ్లపోచంపల్లి గ్రామంలోని మయోరా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో కార్మికుల వేతనాలకు సంబంధించి చారిత్రాత్మక ఒప్పందం కుదిరింది. కంపెనీ చరిత్రలో గత 15 సంవత్సరాలుగా జరగని విధంగా తొలిసారిగా వేతన ఒప్పందాన్ని సాధించినట్లు బీఆర్‌టీయూ యూనియన్ ప్రతినిధులు తెలిపారు. ఈ ఒప్పందం ప్రకారం కార్మికులకు రూ.10,800 వేతన పెంపుతో పాటు, ఏడాదికి రెండు నెలల జీతానికి సమానమైన కేపీఐ ప్రోత్సాహక బోనస్ అందించేందుకు అంగీకారం కుదిరింది. కార్మికుల ప్రయోజనాల కోసం బీఆర్‌టీయూ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన చర్చల అనంతరం ఈ ఒప్పందం ఖరారైంది. బీఆర్‌టీయూ యూనియన్ అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ మాయ రాజయ్య సహకారంతో, సలహాదారు కే. సత్యప్రసాద్ సూచనలు, సలహాలతో ఈ ఒప్పందం సాధించినట్లు యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా యూనియన్ జనరల్ సెక్రటరీ జె. సంతోష్ కుమార్ పట్టుదలతో కార్మికుల వేతన సమస్యపై నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం సాధించినట్లు తెలిపారు.

జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యామ్ సుందర్ రెడ్డి సమక్షంలో యాజమాన్యం, కార్మిక సంఘం ప్రతినిధుల మధ్య చర్చలు జరిగి వేతన ఒప్పందం ఖరారైంది. దీంతో కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల్లో ఆనందం వ్యక్తమైంది. ఈ సందర్భంగా యాజమాన్యం తరఫున ఫ్యాక్టరీ మేనేజర్ వీరభద్రరావు, కంట్రీ హెడ్ హెచ్‌ఆర్ జోసెఫ్ అజయ్, జి. కృష్ణమోహన్ పాల్గొన్నారు. బీఆర్‌టీయూ యూనియన్ తరఫున వైస్ ప్రెసిడెంట్ కే. నర్సింహులు, కే. బాలమల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. శ్రీను, జాయింట్ సెక్రటరీ కే. మధుసూదన్ రెడ్డి, ఏ. మహేష్, కోశాధికారి సీహెచ్. ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. ఈ వేతన ఒప్పందం ద్వారా కార్మికుల ఆర్థిక ప్రయోజనాలకు మరింత భరోసా లభించడంతో పాటు, యాజమాన్యం--కార్మికుల మధ్య సానుకూల వాతావరణం మరింత బలోపేతం అవుతుందని యూనియన్ ప్రతినిధులు తెలిపారు.




## బ్యాంక్ కాలనీ కమాన్ ను ప్రారంబించిన కాట శ్రీనివాస్ గౌడ్

### శశిధర్ రెడ్డి సొంత నిధులతో కమాన్ నిర్మాణం

పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22: బీరంగూడ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీలో నూతనంగా నిర్మించిన కమాన్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దంపతులు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కాలనీ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిధర్ రెడ్డి తన సొంత నిధులతో కమాన్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా కాట దంపతులు శశిధర్ రెడ్డిని అభినందించారు. ప్రజా అవసరాల కోసం ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన మహోత్సవంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని కల్యాన్ నగర్ తిరుమలపూర్ గ్రామంలో నిర్వహించిన వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నాయకులతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక నిమజ్జనంలో భక్తులతో కలిసి పాల్గొన్నారు.వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక నిమజ్జన మహోత్సవంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో,ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల పిఏసిఎస్ చైర్మన్ బొలుసని భీంరెడ్డి, మాజీ చైర్మన్ కనకం మొగులయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ అధ్యక్షులు పెంటమీది వెంకటయ్య, పీరంపల్లి సర్పంచ్ గడ్డం వెంకటయ్య, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, లాలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య,గోల్ల చిన్నయ్య, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సత్తా చాటండి: జిఎంఆర్

### కబడ్డీ క్రీడాకారులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచన



పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సంగారెడ్డి జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటి ప్రథమ స్థానాన్ని సాధించే దిశగా సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతను ప్రోత్సహిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత మంది క్రీడాకారులు ఎదిగే అవకాశం ఉంటుందని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరగనున్న రాష్ట్రస్థాయి జూనియర్స్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలకు సిద్ధమవుతున్న సంగారెడ్డి జిల్లా జూనియర్స్ కబడ్డీ జట్టు కోసం పటాన్‌చెరు డివిజన్‌లోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణ శిబిరాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు అందుతున్న శిక్షణ, ఫిట్‌నెస్, ప్రాక్టీస్ విధానాన్ని పరిశీలించి కోచ్‌లతో మాట్లాడారు. క్రీడాకారులతో మాట్లాడుతూ పోటీలకు వారి సన్నద్ధతను తెలుసుకున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రత్యర్థి జట్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు శారీరక దారుఢ్యంతో పాటు వ్యూహాత్మకంగా సిద్ధం కావాలని సూచించారు. కబడ్డీ మన దేశ సాంప్రదాయ క్రీడల్లో ఒకటని, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతో మంది ప్రతిభావంతులు ఈ క్రీడ ద్వారా వెలుగులోకి వస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. గెలుపు, ఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రమశిక్షణ, పట్టుదల, జట్టు సమన్వయంతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. రాష్ట్రస్థాయి ఛాంపియన్‌షిప్‌లో సంగారెడ్డి జిల్లా జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ జాతీయ జట్టు మాజీ కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కబడ్డీ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, కౌన్సిలర్ అంతి రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, వెంకటేష్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి గౌతమ్, జూనియర్స్ కోచ్ పందు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# వడ్డే రామారావు కుటుంబానికి టిడబ్ల్యూజేఎఫ్ భరోసా



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** సీనియర్ జర్నలిస్ట్ వడ్డే రామారావును తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా బృందం మంగళవారం రాత్రి పరామర్శించింది. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆయన తండ్రి వడ్డే నాగయ్య చిత్రపటానికి ఫెడరేషన్ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్ నేతృత్వంలో రమణగుట్టలోని రామారావు నివాసానికి వెళ్లిన నాయకులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సయ్యద్ ఖదీర్ మాట్లాడుతూ ప్రజా సేవలో సర్పంచ్‌గా, ఉపసర్పంచ్‌గా, కమ్యూనిస్టు నాయకుడిగా వడ్డే నాగయ్య చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు రామారావు కృషి చేయాలని ఆకాంక్షించారు. 'ఈ కష్ట సమయంలో మీకు అండగా ఫెడరేషన్ ఉంటుంది' అంటూ రామారావుకు భరోసా ఇచ్చారు. యువతరానికి వడ్డే రామారావు అనుభవం, సలహాలు, సూచనలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. వడ్డే నాగయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతోష్ చక్రవర్తి, జిల్లా సహాయ కార్యదర్శి యాకేష్, జిల్లా కమిటీ సభ్యులు షేక్ జానీ పాషా, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొర కొప్పుల రాంబాబు, యూనియన్ నాయకులు ఎస్వీ రెడ్డి, రోశి రెడ్డి, మురళి, కుంభం. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మైలార్‌దేవ్‌పల్లిలో గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పలు గణేష్ మండపాలను సందర్శించారు. పద్మశాలిపురం, మాధుబన్ కాలనీ, అర్జున్ బస్తీ, ఎన్టీఆర్ నగర్, బుద్వేల్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలకు వెళ్లి విఘ్నేశ్వరుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, యువతను ఎమ్మెల్యే అభినందించారు. ఉత్సవాలను భక్తి, ఐక్యత, సోదరభావంతో కొనసాగించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మండపాల సందర్శన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు స్వాగతం పలికారు.

## నార్సింగి ముదిరాజ్ సంఘం గణనాథుడి లడ్డూరు రూ.71 వేలకు దక్కించుకున్న ఇస్త్రారి చంటిముదిరాజ్



**గండిపేట(క్రైమ్ మిర్రర్):** నార్సింగి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూ వేలం పాట ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో ఇస్త్రారి చంటిముదిరాజ్ 71 వేల రూపాయల పాడి వేలం పాటలో భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాధుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, పెద్ద మనుషులు, జల్లి వెంకటేష్‌ముదిరాజ్, ఇస్త్రారి శ్రీను, జల్లి నాగేష్, జల్లి మహేష్, ప్రశాంత్‌ముదిరాజ్, కొల్లూరు మహేందర్‌ముదిరాజ్, నవీన్ పైల్వాన్, ఇస్త్రారి భాస్కర్, చాకలి రవి, ముత్యాలుయాదవ్ తదితరులు పాల్గొని లడ్డూ వేలం పాటను విజయవంతం చేశారు.

## డీజెఎఫ్ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అక్టోబర్ 7న సంగారెడ్డిలో 11వ రాష్ట్ర మహాసభలు

### మహాసభలకు హాజరు కావాలని డీజెఎఫ్ నాయకుల ఆహ్వానం



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22: దళిత జర్నలిస్టుల ఫోరం (డీజెఎఫ్) 11వ రాష్ట్ర మహాసభలకు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని డీజెఎఫ్ నాయకులు మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు. అక్టోబర్ 7న సంగారెడ్డిలో నిర్వహించనున్న మహాసభల పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభల కరపత్రాన్ని ఆయనకు అందజేశారు. డీజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తలారి యాదగిరి మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై పోరాటానికి డీజెఎఫ్ ముందుంటుందని తెలిపారు. దళిత జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య, అర్హులకు ఉచిత బస్, రైలు పాసులు, నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత జర్నలిస్టులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించడంతో పాటు, అకాల మరణం చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాపాక విజయ్ రాజు, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, పుల్కల్ మండల డీజెఎఫ్ అధ్యక్షుడు రవికుమార్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని డీజెఎఫ్ నాయకులు కోరారు.

# గురువులకు పాదాభివందనం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



## భూ రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

**ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే నిర్వహించాలి**

**అదనపు కలెక్టర్ వినోద్ కుమార్**

**వనపర్తి సెప్టెంబర్ 22 క్రైమ్ మిర్రర్ :** వనపర్తి జిల్లాలో భూముల రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ సర్వేయర్లను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో జిల్లాలోని సర్వేయర్లతో అదనపు కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న రీ-సర్వే పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ దరఖాస్తులు, భూ సరిహద్దు వివాదాలు తదితర అంశాలపై సమీక్షించారు.అదనపు కలెక్టర్ వినోద్ కుమార్. మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలని ఆదేశించారు.సర్వే ప్రక్రియలో రైతులు, భూ యజమానుల నుంచి వచ్చే వినతులు, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. భూ సరిహద్దు వివాదాల విషయంలో పారదర్శకంగా వ్యవహరించి, వాస్తవాలను పరిశీలించిన అనంతరం స్పష్టమైన నివేదికలను అందించాలని సూచించారు.వివిధ సర్వే విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రీ-సర్వే పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా సర్వే ఏ డీ శ్రీనివాస్, మండల స్థాయి సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎల్ఏను సన్మానించిన సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ బొలుసని భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, సర్పంచులు మోర సత్యమ్మ వెంకటేష్, బక్కని వెంకటయ్య,మాజీ అధ్యక్షులు పెంటమీది వెంకటయ్య,మణెమ్మ,రమేష్ యాదవ్, హరినాథ్ రెడ్డి,తమ్మలి రాంచెంద్రయ్య, గాంగ్య, ల్యగల లాలు,కర్రే వినోద్ కుమార్, భరత్ రెడ్డి,పోతగాళ్ల కృష్ణ,బొంరెడ్డి పల్లి మొగులయ్య, నాగేష్,నర్సిములు,తదితరులు పాల్గొన్నారు...

## పత్తికుంట వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు



గండిపేట్,(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ ప్రాంతంలో తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనానికి భక్తులు పత్తికుంటకు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ అసెంబ్లీ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై శ్రీధర్, రాజేంద్రనగర్ డివిజన్ కన్వీనర్ జి బాబురావు, జాయింట్ కన్వీనర్ ఇ వేణుగోపాల్ రెడ్డి, శివ, సురేష్, మూర్తి తదితరులు వివిధ శాఖల అధికారులతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రథమ ప్రాధాన్యత**

**నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు, సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం**

**మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి**

**100 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**25 ఏళ్లుగా గురుపూజోత్సవాలు నిర్వహించడం అభినందనీయం**

**ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ పాండు, డిఈఓ రోహిణి హాజరు**







**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22:** నవ సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, భావి భారత పౌరులను తీర్చిదిద్దాల్సిన గురుతర బాధ్యత వారిపై ఉందని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ పాండు అన్నారు. గత 25 ఏళ్లుగా ప్రతి ఏటా గురుపూజోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని అభినందించారు. పటాన్‌చెరు డివిజన్‌లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి ప్రభుత్వ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ.. విద్యార్థి ఉత్తమ పౌరుడిగా ఎదగడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమన్నారు. తల్లిదండ్రులు జన్మనిస్తే.. ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పి ఉత్తమ భవిష్యత్తును అందిస్తారని తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో విద్యార్థులు, ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి ఎమ్మెల్యే జీఎంఆర్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. గత 25 ఏళ్లుగా గురుపూజోత్సవాలు నిర్వహిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడంలో ఎమ్మెల్యే ముందుంటారని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం ప్రస్తుత సమాజంలో తీవ్రమైన సమస్యగా మారిందన్నారు. పాఠశాల స్థాయి నుంచే మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అధిక శాతం పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.కేజీ నుంచి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్యతో పాటు మౌలిక వసతులు కల్పిస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని, నాణ్యమైన విద్య కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లకు డిమాండ్ పెరుగుతోందని పేర్కొన్నారు. పటాన్‌చెరును ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో విధులు నిర్వహిస్తున్న 100 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. 25 ఏళ్లుగా గురుపూజోత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన 'గురువులకు పాదాభివందనం' సాంస్కృతిక కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ మంత్రముగ్ధులయ్యారు. విద్యార్థులను అభినందిస్తూ స్వయంగా రూ.26 వేల నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.మత్తు పదార్థాల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి.




## వ్యవసాయానికి 15 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** వర్షాభావ పరిస్థితులలో రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణమే వ్యవసాయానికి 15 గంటల విద్యుత్ అందించాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కరువు ఛాయలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం మాత్రం రైతుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు లేక పంటలు దెబ్బతింటున్న సమయంలో కనీసం బోర్ల కింద సాగు చేసుకుంటున్నా రైతులకైనా 15 గంటల విద్యుత్తు అందించి పంటలను కాపాడాలని కోరారు. విద్యుత్తు అంతరాయంతో బోర్ల కింద నాటు వేసిన రైతు లు నీరు అందక నాటుపెట్టిన వరి పొలాలు కళ్ళముందే ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరువు పరిస్థితిలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యామ్నయం ఏర్పాటు చేయాలని కోరారు. ట్రాన్స్ఫార్మర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్తు కోతలతో రైతులు నష్టపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికే కరెంటు నీటి కొరత కారణంగా ఎండి పోయిన పంటలను ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే చెయ్యాలని కోరారు. ఎండిపోయిన ప్రతి ఎకరా పంటకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. కరువు ప్రభావిత గ్రామాలను గుర్తించి ప్రత్యేక బృందాలను వేసి పంట నష్టం అంచనా వేయాలని కోరారు.

## అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం.. సమగ్ర అభివృద్ధే ధ్యేయం

**ఈదుల నాగులపల్లిలో రూ.25 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం**


**అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్ రూ.3 లక్షల విరాళం**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 22: నియోజకవర్గంలోని అన్ని వర్గాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈదుల



నాగులపల్లి గ్రామంలో రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కోసం తన సొంత నిధుల నుంచి రూ.3 లక్షలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, డీఈ కృష్ణవేణి, ఏఈ ఫైజాన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు రవీందర్ రెడ్డి, కొమరయ్య, శ్రీకాంత్, నాగరాజు, శ్రీశైలం, నాయకులు రమేష్, చెన్నారెడ్డి, సాయి చరణ్ గౌడ్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.